### నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోయాయి

ఇంటర్నెట్ డెస్క్ దేశంలో నిరుద్యోగ సమస్యకు యూపీఏ, ఎన్డీయే ప్రభుత్వాలు సరైన పరిష్కారం చూపించలేకపోయాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఉత్పత్తి ఆధారిత దేశంగా మనం విఫలమై.. దానిని చైనాకు అప్పగించామన్నారు. ఇకనైనా మనం ఉత్పత్తి పైనే పూర్తిగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. 'మేకిన్ ఇండియా' మంచి ఆలోచనే అయినప్పటికీ దానిని అమలుచేయడం

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

### కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ నిరసనలు...

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం బైంసాలోని అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. బీజేపీ కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు విషయంలో ప్రతిసారి వివక్ష

సూర్యాపేట | మంగళవారం | 04-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 352 | పేజీలు: 4 | వెల: రూ.1/-


13న డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని

## నరేంద్ర మోదీ భేటీ


- ఫ్రాన్స్ పర్యటన నుండి నేరుగా అమెరికా వెళ్లనున్న మోదీ
- ఫిబ్రవరి 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు వాషింగ్టన్ డీసీలో ఉండనున్న మోదీ
- కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, ఎన్నారైలతో సమావేశం కానున్న మోదీ



2

ఏపీ, తెలంగాణ విభజన అంశాలపై కేంద్ర హోంశాఖ

## కీలక సూచన



- విభజన అంశాలపై ఏపీ, తెలంగాణ అధికారులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ
- ఇరు రాష్ట్రాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచన
- నిధుల పంపకాల విషయంలో పట్టుబట్టవద్దన్న కేంద్ర హోంశాఖ

2

న్యూఢిల్లీ,ఫిబ్రవరి03,(నిజం చెపుతాం) ఉభయ తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం అంశాలను పరిష్కరించుకోవాలని కేంద్ర హోంశాఖ సూచించింది.

కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపిన

## ఫార్మర్స్ అసోసియేషన్



- ప్రతిపక్ష నేతగా ఉండి అసెంబ్లీకి హాజరు కావడం లేదంటూ లీగల్ నోటీసులు
- అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో వివరణ కోరాలని స్పీకర్‌కు విజ్ఞప్తి
- నోటీసులు పంపిన 'ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ'

హైదరాబాద్,ఫిబ్రవరి03,(నిజం చెపుతాం) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. ప్రతిపక్ష నేతగా ఉండి అసెంబ్లీకి హాజరుకావడం లేదంటూ, కాబట్టి ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని 'ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ' నేడు నోటీసులు పంపింది. శాసనసభలో ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యారని, అందువల్ల ఆయన శాసనసభ్యుడిగా కొనసాగే అర్హతను కూడా కోల్పోయారని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు.

ఏఐ అంటే హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా

# ఏఐ సిటీ నిర్మాణం

**- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



- తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీ
- ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం
- 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏఐ సిటీని నిర్మించబోతున్నాం
- ఏఐ అంటే తెలంగాణ... హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతాం
- పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం

2

హైదరాబాద్,ఫిబ్రవరి03,(నిజం చెపుతాం) తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ' లో నిపుణులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలోఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏఐ సిటీని నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ... హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధరా బాబు ప్రారంభించారు. డీటీసీసీ భారత్లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.

## తెలంగాణ ఈఏపీసెట్ షెడ్యూల్ విడుదల..

- మే 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఇంజినీరింగ్ పరీక్ష
- ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు

**– ఫిబ్రవరి 22 నుండి ఈఏపీసెట్ దరఖాస్తుల స్వీకరణ**




హైదరాబాద్,ఫిబ్రవరి03,(నిజం చెపుతాం) తెలంగాణలో ఎంసెట్ పూర్తి షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఈరోజు తెలంగాణ ఈఏపీసెట్, తెలంగాణ పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. హైదరాబాద్‌లోనిజేఎన్టీయూలో తెలంగాణ ఈఏపీసెట్ 2025 కమిటీ తొలి సమావేశం జరిగింది. అనంతరం వెబ్‌సైట్ దరఖాస్తు స్వీకరణ తేదీలు, పరీక్ష తేదీలను ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. ఈఏపీసెట్ పరీక్షలను జేఎన్టీయూ నిర్వహించనుంది.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర...

- ఎల్లుండి 70 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ - అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల కమిషన్

**- ఫిబ్రవరి 5న సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ ప్రచురణపై నిషేధం**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి03,(నిజం చెపుతాం) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఎల్లుండి (ఫిబ్రవరి 5) 70 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈరోజు సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగిసింది. అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ, అధికారం దక్కించుకోవాలని బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. బీజేపీ నగరంలో 22 రోడ్డు షోలు నిర్వహించింది. ఎల్లుండి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఉత్తరప్రదేశ్, తమిళనాడులోని ఒక్కో అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.

## తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం

**తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లే**



- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం
- లోక్ సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగం
- దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదన్న రాహుల్
- రాహుల్ గాంధీ

➢ మిగతా 2వ పేజీలో..

## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు....

- 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు
- సంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు
- త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు
- కుంభమేళా ప్రాంతజ్లలో భద్రతను మరింత పటిష్టం
- మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు



➢ మిగతా 2వ పేజీలో..

ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ కేటీఆర్

## వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ



- విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రలతో కూడిన ధర్మాసనం
- బీఆర్ఎస్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం
- తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్,ఫిబ్రవరి03,(నిజం చెపుతాం) గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొంది, ఆ తర్వాత అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే అంశానికి సంబంధించి గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జత చేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడానికి ఇంకా ఎంత సమయం కావాలని సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను ప్రశ్నించింది.

రాష్ట్రంలో బీసీ జనాభా

## 46.25 శాతం



- ముస్లిం బీసీ జనాభా 10.08 శాతం
- ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం
- ఓసీ జనాభా 13.21 శాతం
- ముస్లిం ఓసీ జనాభా 2.48 శాతం

2

## ఏఐ అంటే హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా ఏఐ సిటీ నిర్మాణం

**మొదటిపేజీ తరువాయి..**
ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ "యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ, ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు" అని శ్రీధర్ బాబు తెలిపారు.

## ఫిబ్రవరి 13న డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ

**మొదటిపేజీ తరువాయి..**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నట్లు ఇంగ్లీష్ మీడియాలో వార్తలు వచ్చాయి. వాషింగ్టన్ డీసీలో ఈ భేటీ ఉండనుందని సమాచారం. అమెరికా పర్యటన సందర్భంగా మోదీకి ట్రంప్ విందు కూడా ఇచ్చే అవకాశముంది.ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన ముగించుకొని ఈ నెల 12వ తేదీ సాయంత్రం వాషింగ్టన్ డీసీ చేరుకుంటారు. ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఆయన అమెరికా రాజధానిలోనే ఉంటారు. ఈ రెండు రోజుల పాటు అమెరికన్ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో, ఎన్నారైలతో ఆయన సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి.మెక్సికోపై అమెరికా సుంకాల విధింపు వాయిదా తమ దేశంపై సుంకాల విధింపును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేశారని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ తెలిపారు. ట్రంప్‌తో ఆమె ఫోన్ కాల్‌లో మాట్లాడారు. అనంతరం ఈ విషయాన్ని ఆమె వెల్లడించారు. మెక్సికోతో పాటు కెనడా, చైనాలపై అధిక సుంకాలను విధిస్తామని ట్రంప్ పేర్కొనడం తెలిసిందే. తాజాగా, మెక్సికోపై మాత్రం సుంకాల విధింపును ట్రంప్ వాయిదా వేసినట్లు క్లాడియా తెలిపారు.

## ఏపీ, తెలంగాణ విభజన అంశాలపై కేంద్ర హోంశాఖ కీలక సూచన

**మొదటిపేజీ తరువాయి..**
విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల అధికారులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు.విభజన జరిగి పదేళ్లు దాటినా పలు అంశాలు ఇంకా పరిష్కారం కాలేదు. ఈరోజు జరిగిన సమావేశంలో విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా హోంశాఖ పలు కీలక వ్యాఖ్యలు చేసింది.ఇరు రాష్ట్రాలు సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేసింది. నిధుల పంపకాల విషయంలో సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, ఎక్కువ కావాలని పట్టుబడితే రెండు రాష్ట్రాలకు నష్టం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొంది.9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విషయంలో న్యాయ సలహాలతో ముందుకు వెళ్లాలని హోంశాఖ సూచించింది. పలు అంశాలపై తదుపరి సమావేశంలో ఒక నిర్ణయానికి వద్దామని హోంశాఖ తెలుగు రాష్ట్రాల అధికారులకు తెలిపింది.

## వసంత పంచమి.. కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా లో నేడు వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు.సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్నారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మౌని అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతజ్ఞలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు. నాగసాధువులు కూడా రానున్నారు.త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా: కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది.జనవరి 29న మౌని అమావాస్యను పురస్కరించుకుని కుంభమేళాకు భక్తులు పోటెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు. సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది.

## మార్కండేశ్వర దేవాలయం జాతరలో భాగంగా పూజా కార్యక్రమాలు

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి3,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ మార్కండేశ్వర దేవస్థానంలో దిగ్విజయంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా విఘ్నేశ్వర పూజా,ఆంజనేయ పూజా కార్యక్రమం,అనంతరము యజ్ఞం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ,భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యాం

**మొదటిపేజీ తరువాయి..**
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. దేశంలో కులగణన ఎందుకు చేయడంలేదని ఎన్డీయే ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో కులగణన చేసి సక్సెస్ అయ్యామని అన్నారు. తెలంగాణలో 90 శాతం మంది వెనుకబడినవాళ్లేనని తెలిపారు. ఇక, రాష్ట్రపతి ప్రసంగంలోని అంశాలు ప్రతి సంవత్సరం ఒకేలా ఉంటున్నాయని విమర్శించారు. మేకిన్ ఇండియా పథకం ఉద్దేశం మంచిదేనని, కానీ ఇప్పటిదాకా ఆ పథకంతో ఒరిగిందేమీలేదని వ్యాఖ్యానించారు. మేకిన్ ఇండియా ఆచరణలో ప్రధాని నరేంద్ర మోదీ విఫలమయ్యారని రాహుల్ గాంధీ అన్నారు. చాలా సంస్థలు ఉత్పాదనలు పెంచడానికి ప్రయత్నించాయని, కానీ తయారీ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోయిన విషయం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం మొత్తం ఉత్పత్తులను చైనాకు అప్పగించామని అన్నారు. ఉత్పత్తుల పెంపుపై భారత్ దృష్టి సారించాలని సూచించారు. సాఫ్ట్ వేర్ విప్లవం గేమ్ చేంజర్ లా నిలుస్తుందని రాహుల్ అభిప్రాయపడ్డారు.60 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా జీడీపీ పడిపోయిందని... 2014లో 15.3 శాతం ఉన్న జీడీపీ 12.6 శాతానికి పడిపోయిందని వివరించారు. ఏఐలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల ముందు అకస్మాత్తుగా 70 లక్షల ఓట్లు పెరిగాయని, ఓటర్ల సంఖ్య ఉన్నట్టుండి ఎందుకు పెరుగుతోందో ఈసీ చెప్పాలని అన్నారు.

# తెలంగాణలో ఏ సామాజిక వర్గం ఎంత ఉందంటే?

**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణ రాష్ట్రంలో ఏయే సామాజిక వర్గాలు ఎంత శాతం ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో వెల్లడైంది. ఈ అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్‌గా ఉన్న బీసీ ఉప సంఘానికి ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి సర్వే నివేదికను అందజేశారు.సర్వేలో 96.9 శాతం మంది లేదా 3.54 కోట్ల మంది పాల్గొన్నారు. 3.1 శాతం మంది లేదా 16 లక్షల మంది సర్వేకు అందుబాటులో లేకుండా దూరంగా ఉన్నారు.ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో బీసీ జనాభా 46.25 శాతంగా ఉంది. ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, ఓసీలు 15.79 శాతం ఉన్నారు.సర్వేలో వెల్లడైన వివరాల ప్రకారం, తెలంగాణలో మొత్తం 1,15,79,457 కుటుంబాలు ఉన్నాయి. ఈ సర్వేలో 1,12,15,134 (96.4 శాతం) కుటుంబాలు పాల్గొన్నాయి. సర్వేకు దూరంగా 3,64,323 (3.1 శాతం) కుటుంబాలు ఉన్నాయి. సర్వేలో 3,54,77,554 కోట్ల జనాభా పాల్గొంది. సర్వేకు దూరంగా 16,00,000 మంది ఉన్నారు.జనాభాలో పురుషులు 1,79,21,183 (50.51 శాతం) మంది, మహిళలు 1,75,42,597 (49.45 శాతం) మంది ఉండగా, థర్డ్ జెండర్ 13,774 (0.04 శాతం) మంది ఉన్నారు.సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీ జనాభా 1,64,09,179 (46.25 శాతం), ఎస్సీ 61,84,319 (17.43 శాతం), ఎస్టీ 37,05,929 (10.45 శాతం), ఓసీ 47,21,115 (13.21 శాతం), ముస్లిం బీసీ 35,76,588 (10.08 శాతం), ముస్లిం ఓసీ జనాభా 8,80,424 (2.48 శాతం) ఉన్నారు.

# అంబిటస్ ది స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు, అక్షరాభ్యాసం

**- అంబిటస్ విద్య సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి**

చౌటుప్పల్,ఫిబ్రవరి 3(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని అంబిటస్ ది స్కూల్ చౌటుప్పల్ నందు వసంత పంచమి... అక్షరాభ్యాసం వేడుకలను అంబిటస్ విద్య సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమాన్ని అంబిటస్ విద్య సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి,జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించినారు. అనంతరం విగ్నేశ్వర,మహాసరస్వతి హోమ పూజా కార్యక్రమాలు చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి,పిసాటి శ్రీకాంత్ రెడ్డి లు ఘనంగా నిర్వహించారు.వేద పండితులు సామూహిక పూజ నిర్వహించి,నూతన ప్రవేశం పొందిన చిన్నారులకు అక్షరాభ్యాసం గావించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... జ్ఞాన సరస్వతి దేవి ఆస్సులతో విద్యార్థులు సంస్కారవంతమైన జ్ఞానాన్ని పెంపోదించుకోవాలని అన్నారు.ఉపాధ్యాయులు కూడా నిత్యం నూతన విషయాలని విద్యార్థులకు అందించి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ధమరుకం నుండి వెలువడిన శబ్దాలే సంస్కృత భాష అని,ఈనాటి ప్రపంచంలోని అన్ని భాషలకు సంస్కృతం మొదటిదని అన్నారు. అంబిటస్ ది స్కూల్ లో చదువుతో పాటు,సంస్కారాన్ని అందిస్తూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేటట్టుగా ఏనలేని కృషి చేస్తోందని, భారతీయ కళలకు నిలయమైన ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని చైర్మన్ జైపాల్ రెడ్డి తెలిపారు.నర్సరి చిన్నారులు ఎంతో రాగయుక్తంగా సరస్వతి శ్లోక పఠనం చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అనంతరం పూజా కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు,విద్యార్థులకు ప్రజలకు భోజన సదుపాయాలు



ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,పట్టణ ప్రజలు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ను కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకించడం సిగ్గుచేటు

**- బిజెపి రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్**
**- నరేంద్రమోడీ మరియు నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం**

చౌటుప్పల్ ఫిబ్రవరి 3(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బిజెపి శ్రేణులు హర్షంవ్యక్తం చేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ2025-26 ప్రకటించిన ఆర్థిక బడ్జెట్ లో అన్ని రాష్ట్రాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేద మధ్యతరగతి వర్గాలకు ఈ బడ్జెట్ లో సముచిత న్యాయం జరిగినది గ్రామీణ పేద ప్రజల, కూలీల రైతులను, విద్య,ఆరోగ్యం ఉపాధి పైన ప్రత్యేక దృష్టి పెట్టిన విధానం ప్రతి ఒక్కరూ హర్షిస్తున్నారన్నారు. 12 లక్షల వార్షిక ఆదాయం కలిగిన వారికి ఎలాంటి పన్ను విధానం లేకపోవడం ఉద్యోగులకు నిరుద్యోగులకు మంచి బడ్జెట్ గా అభివర్ణిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలోని రోడ్లు మంచినీరు వ్యవసాయంపై పెట్టిన దృష్టి మరియు స్వదేశీ వస్తువుల ఉత్పత్తి హర్షించదగ్గదన్నారు.నేషనల్ హైవే రోడ్లు వేగవంతమైన రైళ్లు,రైల్వే రోడ్లు,రైల్వేస్టేషన్లలో ఆధునీకరణ,నూతన విమానాశ్రయాల నిర్మాణం,వైద్య కళాశాలలో సీట్ల పెంపు అందరూ కొనియాడుతున్నారు. దేశ భద్రత విషయంలో రాజీలేని నిర్ణయాలు ప్రపంచం అర్శిస్తున్నది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా దారులు చూపే బడ్జెట్ అన్నారు. ఈ బడ్జెట్ జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వ్యతిరేకించి ధర్నాలు చేయటం సిగ్గుచేటని, ఓటర్లను మబ్బ పెట్టే పథకాలతో రాష్ట్రాలను దివాళించే కాంగ్రెస్ నాయకులు బడ్జెట్ ని వ్యతిరేకించటం మానుకొవాలి.లేనిచో ప్రజలకు మీరు దూరమవుతారన్నారు. ఇంత చక్కటి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు అభినందనలు తెలియజేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి సోమవారం చౌటుప్పల్ పట్టణంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం,ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు,కంచర్ల గోవర్ధన్




రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి, కాసుల వెంకటేశం, చినుకుని మల్లేశం,దిండు భాస్కర్,పబ్బు వంశీ,కడారి ఐలయ్య,ఉడుగు యాదయ్య అల్మాస్ పేట గౌతమ్,మిర్యాల రవి, పెదగొని జంగయ్య, ఇస్తారి,వెంకటేశం, బడుగు ధనుంజయ, అమృతం దశరథ,దామోదర్ రెడ్డి,గట్టు మొగులయ్య,బుడ్డ సురేష్,తోకల సాయికుమార్,మార్గం స్వామి,నరహరి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేలగొంతులు పోస్టర్ ఆవిష్కరణ

**- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మునుగోడుమండల కమిటీ**

మునుగోడు ఫిబ్రవరి 03 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని మాదిగ దండోరా లక్ష డప్పులు వేలగొంతుల పోస్టర్ ఆవిష్కరణ చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మునుగోడు మండల కమిటీ. మునుగోడు మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ సభ్యులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ను ఏకీభవిస్తూ ఏబిసిడి వర్గీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం సంఘీభావం తెలిపి త్వరలోనే వర్గీకరణ చేయాలని మాట్లాడారు. ఈనెల 7వ తారీఖున హైదరాబాద్ నగరం నడిబొడ్డులో జరగబోయే కార్యక్రమానికి నాంది పలికిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన విజయభేరి సభకు మాదిగ మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఎమ్మార్పీఎస్,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల



నాయకులు, కార్యకర్తలు,ఇతర సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాజీ జిల్లాఉపాధ్యక్షుడు పందుల మల్లేష్,ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్,దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుర్రాల పరమేష్,మాజీ ఎంపీటీసీలు పందుల భాస్కర్,భీమనపల్లి సైదులు,పృధ్వి దినపత్రిక సంపాదకులు పగడాల నాగయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి యాదగిరి,పందుల నరసింహ,పందుల రాజేష్,ఇరుగు బాలస్వామి,పందుల వీరేశం,ఏర్పుల శ్రీను,పందుల పాండరి,చిలుముల రావణ్,దుబ్బ విజయ్ భాస్కర్,ఏర్పుల గిరి,పందుల రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన చౌటుప్పల్ సిఐ



**- జి.మన్మధ కుమార్**

చౌటుప్పల్,ఫిబ్రవరి 3(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నిజం చెపుతాం దినపత్రిక క్యాలెండర్ ను సోమవారం చౌటుప్పల్ సిఐ ఛాంబర్ లో సిఐ జి.మన్మధ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ పాత్ర వహిస్తున్న మీడియా రంగం ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుందని,నిజాలను వెలికితీయడంలో నిజం చెపుతాం దినపత్రిక పనిచేస్తుందని తెలియజేస్తూ,నిజం చెపుతాం చౌటుప్పల్ మండల దినపత్రిక రిపోర్టర్ కూచిమల్ల భగవంత్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు ఎస్సైలు కనకటి యాదగిరి గౌడ్,ఎం.లక్ష్మయ్య లు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన చౌటుప్పల్ తహసిల్దార్



**- శివకోటి హరికృష్ణ**

చౌటుప్పల్,ఫిబ్రవరి 3(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నిజం చెపుతాం దినపత్రిక క్యాలెండర్ ను సోమవారం చౌటుప్పల్ మండల తహసిల్దార్ శివకోటి హరికృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. నిజాలను వెలికితీయడంలో నిజం చెపుతాం దినపత్రిక పనిచేస్తుందని తెలియజేస్తూ,నిజం చెపుతాం దినపత్రిక రిపోర్టర్ కూచిమల్ల భగవంత్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు ఉప తహసిల్దార్ పజ్జూరి సిద్ధార్థ రెడ్డి,ఆర్ఐ కొప్పోలు సుధాకర్ రావు లు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి టైర్స్ మల్టీ బ్రాండెడ్ షోరూం ప్రారంభోత్సవం



చౌటుప్పల్,ఫిబ్రవరి 3(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని వలిగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి టైర్స్ మల్టీ బ్రాండెడ్ షోరూంను షోరూం యజమానులు తోర్పునూరి సాయి గౌడ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,సందగళ్ళ సతీష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, తోర్పునూరు మల్లేశంగౌడ్,కుక్కల నరసింహ,తోర్పునూరి నరసింహ గౌడ్,చెవ్వగోని వెంకటేశం,గౌడ్ తోర్పునూరి రవి గౌడ్,తోర్పునూరి లింగస్వామి గౌడ్,కొండూరి సత్యనారాయణ,పబ్బు శ్రీకాంత్ గౌడ్,బాలగోని నరసింహ,చెరుకు అశోక్ గౌడ్,బుడ్డ సురేష్, ఉప్పాగుల శ్రీశైలం గౌడ్,కళ్లెం నాగరాజు,బొంగు బాబు,ఏస్.కే షేకిల్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఆలయం లో అన్నప్రసాదం చేసిన పనగట్ల కుటుంబం



తుర్కపల్లి, ఫిబ్రవరి 03(నిజం చెపుతాం) : మండలం లోని మాదాపూర్ గ్రామం లో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణని ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో భాగంగా ఆలయం లో కీర్తిశేషులు పనగట్ల రాజయ్య సత్తమ్మ ల కుమారుడు పనగట్ల లక్ష్మణ్ గౌడ్ లావణ్య ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.కుటుంబ సభ్యులు పనగట్ల శంకర్ గౌడ్,రాములు గౌడ్,వెంకటేష్ గౌడ్, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మార్కండేశ్వర దేవస్థానం జాతరలో అన్నదాన కార్యక్రమం అందరూ ఆహ్వానితులే

**- నాంపల్లి మహేష్ విమల దంపతులు**



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి3,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ మార్కండేశ్వర దేవస్థానం జాతరలో భాగంగా అన్నదాన కార్యక్రమం అనంతరము భావనా ఋషి బద్రావతి దేవి ల కళ్యాణ మహోత్సవం జరుపబడును.అన్నదాన దాతలుగా గత 6 ఆరు సంవత్సరాలుగా నాంపల్లి మహేష్,విమల దంపతులు కుమారుడు రుషి కుమార్,కుమార్తె రీతుశ్రీ లు మార్కండేశ్వర దేవస్థానానికి అన్నదాన పోషకులుగా ఉంటున్నారు.ఈ నేపథ్యంలో అన్నదాన కార్యక్రమం కళ్యాణ మహోత్సవం విజయవంతం చేయాలని అన్నదాన పోషకులు,దేవస్థానం అధ్యక్షులు సూరెపల్లి కుచేలు,దేవస్థాన కమిటీ సభ్యులు గ్రామ ప్రజలను,భక్తులను కోరారు.

# శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం





**-పాల్గొన్న బత్తుల లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం న్యూస్) మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం భక్తులతో కలిసి స్వామివారి కళ్యాణం వీక్షించారు. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, “అవంతీపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినది. భక్తులకు ప్రత్యేకమైన శాంతి, భక్తిభావాన్ని అందించే ఈ ఆలయం, జనుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. ఇక్కడ ప్రతి సంవత్సరం జరిగే కళ్యాణ మహోత్సవం భక్తులకే కాదు, ఈ ప్రాంతానికి కూడా పుణ్యప్రదమైనదీ” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాన్ని అందుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను భక్తిశ్రద్ధలతో వీక్షించారు.

# మృతుని కుటుంబానికి జై భీమ్ సేవ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం...



తుర్కపల్లి, ఫిబ్రవరి 03(నిజం చెపుతాం): మండలం లోని పల్లెపహాడు గ్రామం లో జై భీమ్ సేవా సంఘం సభ్యుడు పాంగల నర్సయ్య అనారోగ్యం తో మరణించగా జై భీమ్ సేవ సంఘం ఆధ్వర్యంలో 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం అదే గ్రామంలో జై భీమ్ సంఘం కోశాధికారి దేశ పాండ్య బాలనర్సింహ గత కొంత కాలం క్రితం మరణించగా వారి కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జై భీమ్ సేవా సంఘం తెలంగాణ వ్యవస్థపాక అధ్యక్షులు మాంధాల స్వామి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాంగల నర్సయ్య,దేశ పాండ్య బాలనర్సింహ ల సేవలు మరువలేనివాని,సంఘంలో చాలా చురుకుగా పని చేసేవారు అని,మంచి మనిషిని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు.జై భీమ్ సేవా సంఘం చాలా మంది నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుంది అన్నారు .ఈ కార్యక్రమంలో జై భీమ్ సంఘం పల్లె పహాడ్ అధ్యక్షుడు బంటు శ్రీనివాసు,సంఘం ఉపాధ్యక్షుడు దేశ పాండ్య పెద్ద బాలయ్య, సంఘం కోశాధికారి దేశ పాండ్య అశోక్, సంఘం సభ్యులు పాంగల లక్మయ్య, సంఘం సభ్యులు దేశ పాండ్య రాములు, సంఘం సభ్యులు దేశ పాండ్య చిన్న బాలయ్య, పాంగల వెంకటేష్, పాంగల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# హలో బీసీ చలో వరంగల్...

**- రాజకీయ యుద్ధ బేరిని విజయవంతం చేసిన..**

**- బీసీ బిడ్డ లందరికి ధన్యవాదాలు తెలియ జేసిన**

**- తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు..**

**- ఎరుకల వెంకటేష్ గౌడ్**



తుర్కపల్లి, ఫిబ్రవరి 03(నిజం చెపుతాం):ప్రశ్నించే గొంతుక బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో వరంగల్ జిల్లా హన్మకొండ ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల ఆవరణలో ఆదివారం నాడు నిర్వహించిన హలో బీసీ చలో వరంగల్ రాజకీయ యుద్ధ బేరి సభకు లక్షలాదిగా తరలివచ్చి తీన్మార్ మల్లన్నను ఆశీర్వదించి సభను విజయవంతం చేసిన బీసీ సోదర సోదరీ మణుల%శీ%దరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు రాజ్యాధికారమే ధ్యేయంగా తమ హక్కుల సాధనకోసం స్వచ్ఛందంగా రాష్టం నలు మూలలనుండి లక్షలాదిగా బీసీ బిడ్డలు పెద్ద ఎత్తున తరలివచ్చి సత్తా చాటారని హర్షం వ్యక్తంచేశారు అను క్షణం బీసీల సంక్షేమ%శీ% కొరకు అలుపెరుగని పోరాట%శీ% చేస్తున్న తీన్మార్ మల్లన్నకు అండగా ఉంటామని పేర్కొన్నారు.

# లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి విరాళం

తుర్కపల్లి, ఫిబ్రవరి 03(నిజం చెపుతాం): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మంగళవారం రోజున జరగబోయే శ్రీ లక్ష్మినర్సింహా స్వామి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని, స్వామివారి కల్యాణానికి,ఆలయ అభివృద్ధికి షా షా ప్రాపర్టీస్ ఎం డి ఈశ్వర్ రెడ్డి (30,116) ముప్పైవేల నూట పదహారు రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గుట్టపైకి వెళ్లే దారి మరమ్మతులు చేస్తానని హామీ ఇచ్చారు.కల్యాణానికి సహకరించిన ఈశ్వర్ రెడ్డి కి గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బూరుగు మధుసూదన్ రెడ్డి,నాగాయపల్లి శివరాములు, బొడ్డేలి రాజు,తిరుక్కోలు నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ కిరాణా అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

**- అధ్యక్షులుగా కామిశెట్టి వెంకటేష్**

**- సెక్రటరీగా లింగస్వామి**



చౌటుప్పల్,ఫిబ్రవరి 3(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో చౌటుప్పల్ కిరాణా అసోసియేషన్ నూతన కమిటీని గోశిక సత్యనారాయణ,వీనం చంద్రారెడ్డి,కామిశెట్టి చంద్రశేఖర్,ఢిల్లీ శంకర్ రెడ్డి,కామిశెట్టి భాస్కర్ ల సహకారంతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కామిశెట్టి వెంకటేష్,సెక్రటరీగా లింగస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా తడకమల శ్రీనివాస్, రమేష్,కృష్ణమూర్తి, వీరోజి ప్రభాకర్,ఉప్పల కృష్ణ,మహేందర్ రెడ్డి, వెంకట్ నర్సయ్య, శీను,నరసింహ,రాజు వెంకన్న మరియు తదితరులు సభ్యులుగా ఉన్నారు.

# ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా:ఇంజ మహేష్ మాదిగ మాదిగ



రాజపేట,ఫిబ్రవరి3(నిజంచెపుతాం) రాజపేట మండలంకాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ ను ఎంఈఎఫ్(మాదిగ ఉద్యోగుల సమాఖ్య) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుని గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని సోమవారం హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎంఈఎఫ్ రాష్ట్ర,జిల్లా నాయకులకు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ కులగణన సర్వే తప్పుల తడక

**- బీసీల జనాభా తక్కువగా చూపారంటూ లింగంగౌడ్ ఆగ్రహం**



మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం న్యూస్)హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణన సర్వే నివేదికలో బీసీల జనాభా శాతాన్ని తక్కువగా చూపారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విమర్శించారు. సమగ్ర కులగణన పూర్తి స్థాయిలో జరగలేదని పేర్కొన్న ఆయన, బీసీలను మోసం చేసే విధంగా ప్రభుత్వం ప్రకటనలు చేస్తోందని ధ్వజమెత్తారు.”తెలంగాణ జనాభాలో బీసీలు 60 శాతానికి పైగా ఉంటారు. కానీ, ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ సంఖ్యను తక్కువగా చూపారు. గత కంటే ఇప్పుడు బీసీ జనాభా తగ్గిందని చూపించడం పూర్తిగా అప్రకృతం. కులాల వారీగా పూర్తి జాబితాను ప్రభుత్వం విడుదల చేయాలి” అని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.బీసీ సంక్షేమ సంఘం ఈ అంశాన్ని తీవ్రంగా ఖండిస్తుందని, తక్షణమే ప్రభుత్వం నివేదికలోని పొరపాట్లను సవరించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# తడకమళ్ళలో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



మిర్యాలగూడ ఫిబ్రవరి 3(నిజం చెపుతాం న్యూస్ )మండలంలోని తడకమళ్ళ గ్రామంలో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల ధారణ గురుస్వాములు ఎర్ర శ్రీను, బొజ్జ సైదులు, పొన్నగోని నరసయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, తడకమళ్ళ పూజారి భవాని శంకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం గ్రామస్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జలంధర్ రెడ్డి, చనగాని సైదులు, రమేష్, నారాయణరెడ్డి, అనంతల నాగరాజు, గురుస్వాములు పొడిశెట్టి గిరి, బొజ్జ రమేష్, జిల్లా శ్రవణ్, పోలిశెట్టి చిట్టి, చందు, భాస్కరాచారి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.దేవాలయ నిర్మాణం పూర్తి అయిన తర్వాత భక్తుల కోసం విస్తృతంగా సేవలు అందుబాటులోకి రానున్నాయి అని గ్రామ పెద్దలు తెలిపారు.

# మహిళా డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ స్పందనకు బీసీ సంఘం ఘనసత్కారం



మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం న్యూస్ )మిర్యాలగూడ: మహిళా డాక్టర్స్ డే సందర్భంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని స్పందన హాస్పిటల్‌లో డాక్టర్ స్పందనను బీసీ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత మాట్లాడుతూ, మహిళా వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, సత్య ప్రకాష్ నాయుడు, సురేష్, అంజి యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ స్పందనకు అభినందనలు తెలిపారు.

# త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వసంత పంచమి మరియు సరస్వతి పూజా కార్యక్రమాలు....

చౌటుప్పల్,ఫిబ్రవరి 3(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోమవారం వసంత పంచమి మరియు సరస్వతి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో 211 మంది బాలబాలికలు పాల్గొని అక్షరాభ్యాసం చేయించుకున్నారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో బాలబాలికలు, తల్లిదండ్రులు,అమ్మమ్మ తాతయ్యలు,నానమ్మ తాతయ్యలు పాల్గొన్నారు.సరస్వతి మాత పూజా కార్యక్రమాన్ని చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ.. ఈరోజు అక్షరాభ్యాసం చేయించుకున్న పిల్లలందరూ భవిష్యత్తులో అత్యున్నత స్థాయి అధికారులుగా ఉన్నత పదవులు అధిష్టించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని





మంజుల,త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు సమన్వయకర్తలు శివరాణి,శ్రీదేవి, మంజుల,జ్యోతి, కొండమ్మ,లోనకుమారి సుమలత,స్వరూప, భార్గవి,శ్రీవాణి,నీరజ, స్వప్న,అంజలి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూనాటి తిరుపతి రావు గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు



మిర్యాలగూడ ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ పట్టణం చైతన్య నగర్ కు చెందిన పూనాటి తిరుపతి రావు నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 1వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పూనాటి లక్ష్మీనారాయణ, తిరుపతిరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వాగ్దేవి' లో వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజ

చందుర్తి ఫిబ్రవరి3 (నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి సందర్భాన్ని పురస్కరించుకొని కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మాట్లాడుతూ... చదువుల తల్లి సరస్వతి అమ్మవారి కృపాకటాక్షాలు పిల్లల అందరి పైన ఉండి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలు సరస్వతి పూజను దీపారాధన, గణనాధుని శ్లోకాలతో పూజలు చేశారు. అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు.




# భారతీయ జనతా పార్టీ మండల శాఖ నూతన కార్యవర్గం

చందుర్తి ఫిబ్రవరి 3 (నిజం న్యూస్): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ల ఆదేశాల మేరకు సోమవారం రోజున చందుర్తి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ కార్యవర్గ నియామకాన్ని చందుర్తి మండల అధ్యక్షులు మొకిలె విజయేందర్ ఆధ్వర్యంలో నియామకం జరిగిందని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా మర్రి మల్లేశం (షిరిడి), పెరిక గంగరాజు లుగా నియమించడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షులుగా లోకోజు సతీష్, ఎల్లాల తిరుపతిరెడ్డి, మటకం మల్లేశం, చింతకుంట గంగాధర్,



లను నియమించడం జరిగిందన్నారు. కార్యదర్శులుగా పరశురాములు, నరేష్, బాపురెడ్డి,శ్రీనివాస్,మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా మల్లేశం, బద్రి, కమలాకర్, శ్రీనివాస్ లను నియమించడం జరిగిందని మండల అధ్యక్షులు మొకిలి విజయేందర్ తెలియజేసారు.

# డాక్టర్ రాపోలు ఫౌండేషన్ చైర్మన్ జన్మదిన వేడుక.... డాక్టర్ రాపోలు రఘునందన్



నకిరేకల్ జనవరి 3( నిజం చెప్తాం ) నకిరేకల్ పట్టణంలోని డాక్టర్స్ కాలనీ శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ నందు డాక్టర్ రాపోలు ఫౌండేషన్ స్థాపించి ఎంతోమంది పేద ప్రజలకు సేవలందిస్తున్న డాక్టర్ రాపోలు రఘునందన్ జన్మదిన వేడుకను వారి సతీమణి డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ స్టాప్ తో పాటు చర్లపల్లి యాదగిరి కొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

**- తెలంగాణ ప్రజలు బిజెపిని క్షమించరు..**
**- కేంద్రం తెలంగాణకు నిధులిచ్చే దాకా శాంతియుతంగా పోరాటం చేస్తాం..**
**- రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు ఉంటే తెలంగాణకు కేంద్రం ఇచ్చిందేంటి..?**
**- శాయంపేట, భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లల్లో జరిగిన నిరసన ధర్నాలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 3:తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, తెలంగాణ ప్రజలు బిజెపిని ఇక ఇప్పటికీ క్షమించరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు జరిగిన తీవ్ర అన్యాయానికి నిరసనగా సోమవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట, భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లల్లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొన్నారు. భూపాలపల్లిలో



జరిగిన నిరసన ధర్నా కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. భూపాలపల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. కొద్దిసేపు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు. ఈ సందర్భంగా రెండు చోట్ల నిరసన ధర్నాలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే ఈ బడ్జెట్ కేటయించినట్టు ఉందని విమర్శించారు. దేశ బడ్జెట్ బీహార్ ఎన్నికల కోసమే అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి కొరకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణ నుండి 8 మంది బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉండి కూడా, తెలంగాణకు పెద్ద గాడిద గుడ్డు తీసుకొచ్చారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తెలంగాణకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమాలల్లో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



మునుగోడు ఫిబ్రవరి 03 (నిజం న్యూస్): హైదరాబాద్ లోని తన నివాసంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన లికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో మాక్ కంపెనీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన షోరూం ప్రారంభం

చందుర్తి ఫిబ్రవరి3 (నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రానికి చెందిన చిలుక రాంప్రసాద్, మాధని రవీందర్ లు సోమవారం మండల కేంద్రంలో మాక్ కంపెనీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల షోరూమ్ ని ప్రారంభించారు... ఈ సందర్భంగా మంచిర్యాల్ ఆటో కంపెనీ సీఈవో నిఖిల్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్లో ఉన్న ఇతర ఎలక్ట్రానిక్ వాహనాల కంటే ఎక్కువ క్వాలిటీతో తమ కంపెనీ వాహనాలు అందజేస్తున్నామని అన్నారు. కేవలం 55 వేల రూపాయలకే 100 కిలోమీటర్ల యావరేజ్ తో ఏ ఇతర ఎలక్ట్రానిక్ వాహనాలు అందించడం లేదనిఅదే తమ ప్రత్యేకత అన్నారు. అదేవిధంగా పట్టణంలోని షోరూంలో వాహనాలు ఏధైతే ధరకు విక్రయిస్తున్నారో గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా అదే దరికి వాహనాలను విక్రయించాలనే ఉద్దేశంతో చందుర్తి మండల కేంద్రానికి డీలర్ షిప్ ఇవ్వడం జరిగిందని అన్నారు. నూతన షోరూం ప్రారంభోత్సవంలో భాగంగా 60 కిలోమీటర్ల యావరేజ్ కలిగినటువంటి మూడు వాహనాలు కలిపి కేవలం ఒక లక్ష 5000 రూపాయలు కి అందజేస్తున్నామని ఇట్టి అవకాశం రానున్న మార్చి 31వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని అన్నారు. ఇదే వాహనాలు ఒక్కొక్కటిగా తీసుకుంటే వాటి ధర 40000 ఉంటుందని కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. రానున్న అతి కొద్ది రోజులలోనే ఎలక్ట్రానిక్ వాహనాలలో మ్యాక్ కంపెనీ అగ్రగామిగా నిలుస్తుందని అందుకు సహకరించవలసిందిగా మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# డఫ్ఫోడిల్స్ హై స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించిన ప్రిన్సిపల్ జుబేద ఖాన్

**- ముఖ్య అతిథి గా పాల్గొన్న డైరెక్టర్ చింతల నరేందర్ ,**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఫిబ్రవరి 3(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణం మల్లంపల్లి రోడ్ లో ఉన్న డఫ్ఫోడిల్స్ హై స్కూల్ లో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలు వేసిన అనంతరం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతల నరేందర్ పాల్గొని వసంత పంచమి విశిష్టత గురించి విద్యార్థులకు తెలియ చేశారు ఈ



కార్యక్రమం లో ప్రిన్సిపల్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కాన్సర్ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**- న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.జయరాం రెడ్డి.**

భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 3: మారుతున్న జీవన శైలి, అలవాట్లు క్యాన్సర్ వ్యాధికి కారణం అవుతున్నాయని న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.జయరాం రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం వలన, పొగాకు సిగరెట్లు తాగడం వలన కాన్సర్ వస్తుందని అన్నారు. కొన్ని క్యాన్సర్లలో లక్షణాలను కూడా గుర్తించడం వీలుకాదని తెలిపారు. ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని జడ్జి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ రోహిణి, ఏ.ఎన్.ఎం లు, ఆశ వర్కర్లు, పేషెంట్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్...

**- ఏఐఎస్ఎఫ్ 2025 డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 3: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 2025వ సంవత్సర డైరీ ని భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ ప్రభుత్వం విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం పాటుపడుతుందని తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకె అన్ని విద్యార్థి సంఘాలు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, సాకేత్ రెడ్డి, కునూరి భగత్, దొంతరబోయిన హరి, శివకృష్ణ, పవన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డఫ్ఫోడిల్స్ పాఠశాల లో మాక్ పోలింగ్ నిర్వహించిన ప్రిన్సిపాల్ జుబేధ ఖాన్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 నిజం న్యూస్ నర్సంపేట మల్లంపెల్లి రోడ్ లో ఉన్న డఫ్ఫోడిల్స్ పాఠశాల లో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికలలో కొంతమంది విద్యార్థిని, విద్యార్థులు నాయకులుగా నిలబడగా మిగతా విద్యార్థులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మాక్ ఎన్నికల ముఖ్య ఉద్దేశం గురించి విద్యాసంస్థల చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ ఓటింగ్ వయసు రాకముందే ఎన్నికల భావనను పరిచయం చేయడానికి మాక్ ఎన్నికలు నిర్వహించామన్నారు. ఈ ఎన్నికల్లో పాల్గొనే వారికి ప్రజాస్వామ్యం, ప్రభుత్వం పాత్ర పై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పిల్లలకు భవిష్యత్తులో బ్యాలెట్ వేయడానికి ప్రోత్సహించడంలో ఈ అనుభవం సహాయపడుతుంది అని అన్నారు. ఈ మాక్ పోలింగ్ లో నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలు జారీ, తదితర అంశాల పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జుబేధ ఖాన్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానుకోట పెట్రోల్ బంకుల్లో జరిగే మోసాలు అంతా ఇంత కాదయ్యా!

## -పెట్రోల్ బంకుల్లో జరిగే మోసాలను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారు....

**- కనీసం నెల రోజులకు ఒకసారైనా పట్టణంలోని పెట్రోల్ బంకులను తనిఖీ చేయడంలో విఫలమైతున్న సంబంధిత అధికారులు.**

**- పెట్రోల్ బంక్ యజమానులు చేసే మోసాల వల్ల నష్టపోతున్నవినియోగ దారులు.**

**- కనీసం జిల్లా అధికారులు కూడా స్పందన లేకపోవడంతో బంకుల యజమా నులు వారి ఇష్ట రీతిగా మోసాలు చేస్తూ వినియోగదారులను దోస్తున్నారు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3, (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో జరిగే మోసాల వల్ల వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. పెట్రోల్ బంకుల్లో ఎలాంటి మోసాలు జరుగుతున్నాయి.వాటిని ఎలా గుర్తించాలి.

### జంప్ ట్రిక్ ఎలా పనిచేస్తుంది?....

పెట్రోల్ బంకు కు వెళ్లాక మీటర్ గమనిస్తే రీడింగ్ ( 0) చేయడం జరుగుతుంది. అది మనకు కూడా కనిపిస్తుంది. పెట్రోల్ నింపడం ప్రారంభించగానే అంతా బాగానే ఉంటుంది అని వినియోగదారుడు లైట్ గా తీసుకుంటాడు. అప్పుడే మోసాలకు పాల్పడతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెట్రోల్ కొట్టడం ప్రారంభించగానే 1, 2 ,3 రీడింగ్ కనిపించకుండా నేరుగా 5, 6, 7, 8 వరకు జంప్ అవుతుంది. ఇలా చేయడం వల్ల వినియోగదారునికి రావలసిన పెట్రోల్ కన్నా తక్కువ వస్తుంది. ఇదే విషయాన్ని సంబంధిత బంకు వారిని" నిజం"ప్రతినిధి ప్రశ్నించగా అలాంటిది ఏమీ లేదని 8 నుండి స్టార్ట్ అయిన కూడా మీకు పెట్రోల్ తక్కువ రాదు అని బుకాయిస్తున్నారు. ఈ విధంగా ప్రతిరోజు ప్రతి పెట్రోల్ బంకుల్లో వందలాది వాహనదారులు పెట్రోలు, డీజిల్ పోయించుకోవడం జరుగుతుంది. వీరు చేసే మోసాలకు ఎంత పెద్ద మొత్తంలో వినియోగదారులు మోసపోతున్నారు.

### షార్ట్ ఫ్యూయలింగ్....

పెట్రోల్ బంక్ వారు చేసే మోసాల్లో షార్ట్ ఫ్యూయలింగ్ ఎక్కువగా కనిపిస్తుంది. దీనిని సింపుల్ గా చెప్పాలంటే మిమ్ములను మాటల్లో పెట్టి తక్కువ ఇంధనం నింపి ఎక్కువ డబ్బులు వసూలు చేసుకుంటారు. ఉదాహరణకు మీరు 100 రూపాయలు విలువైన పెట్రోలు అడిగినప్పుడు అటెండెంట్ మీటర్ను" జీరో" కు సెట్ చేసి ఫ్యూయలింగ్ నింపాలసి ఉంటుంది. కానీ అతను అంతకుముందే 50 రూపాయల రీడింగ్ వద్దనుండి ప్రారంభిస్తాడు. అప్పుడు మీరు వంద రూపాయలు చెల్లించి కేవలం 50 రూపాయల విలువైన ఇంధనాన్ని మాత్రమే పోయించుకుంటారు. ఇలా కాకుండా ఉండాలంటే ఇంధనం నింపే సమయంలో కచ్చితంగా మీటరు" జీరో"కు సెట్ చేసి తదుపరి మాత్రమే పెట్రోల్ లేదా డీజిల్ పోయించు కోవాలి.

### కారు దిగి పెట్రోల్ పోయించుకోవాలి...

కార్లలో ఫ్యూయల్ ఫిల్ చేయించుకునే చాలామంది వాహనం దిగరు. లోపలి నుండి డబ్బులు చెల్లించి ఫ్యూయల్ కొట్టించుకుంటారు. ఇలాంటి వారిని లక్ష్యంగా చేసుకొని మీటర్ రీడింగ్ మార్చకుండానే ఫిల్ చేసుకుంటారు. కాబట్టి ఎప్పుడు పెట్రోల్ కొట్టించిన కూడా కారు దిగి మీటర్ వద్దకు వెళ్లి పోయించుకోవాలి.

### రౌండ్ ఫిగర్ వద్దు....

మనలో చాలామంది 100,200,500,1000 రూపాయలకు రౌండ్ ఫిగర్ గా పెట్రోలు కొట్టించుకుంటారు. ఇలా పోయించుకోవడం వల్ల సులభంగా మోసం చేస్తుంటారు. ముందుగానే పెట్రోల్ మిషన్లో "చిప్స్" తో సెట్టింగ్ చేసి ఇంధనం తక్కువ వచ్చేలా చేస్తారని నిపుణులు చెప్తున్నారు. కాబట్టి వీలైనంతవరకు రౌండ్ ఫిగర్ గా పెట్రోల్ కోట్టించకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు.

**మిగతాది రేపు**

**పెనుగొండ రామారావు, సీనియర్ జర్నలిస్ట్.**

# బిట్స్ లో వైభవంగా వసంత పంచమి వేడుకలు



భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 3: భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ యందు వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌరవ తల్లిదండ్రులు తమ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా అందరికీ వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ తల్లిదండ్రులందరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు చదువుల తల్లి సరస్వతీ దేవి పుట్టినరోజు అని, ఈరోజు అమ్మవారిని సేవిస్తే ఆమె యొక్క కృపా కటాక్షాలు మన మీద ఎల్లవేళలా ఉంటాయని, నూతనంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఈరోజు అక్షరాభ్యాసం చేయించుకుంటే చాలా శ్రేష్టమని అందుకే ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున తల్లిదండ్రులు రావడం ఎంతో సంతోషకరమని, వారి యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా మా పాఠశాల పిల్లల పైన ఉండాలని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మరియు వచ్చే విద్యా సంవత్సరం 10వ తరగతి లోకి అడుగు పెడుతున్న విద్యార్థులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజారి యొక్క ఆశీర్వచనాలు తీసుకున్నారు. అలాగే ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పర్వదినం రోజున వారి తల్లిదండ్రులకు సన్మానం చేసి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గౌరవ తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గార్ల శివారు పాకల యేటి పై చెక్ డ్యాం వెంటనే నిర్మించాలని వెం నరేందర్ రెడ్డికి జన సమితి లేఖ

**- సానుకూల స్పందన, హామీ.**

గార్ల, ఫిబ్రవరి 2, నిజం న్యూస్:-ప్రతి సంవత్సరం వచ్చే వర్షాలు వరదల కారణంగా గార్ల, రాంపురం, మధ్య గల లో చెక్ డ్యాం సుదీర్ఘ కాలం పాటు ప్రజలు పలు ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, అఖిలపక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాఉద్యమాల మూలంగా గతప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓవర్ బ్రిడ్జికి శిలాఫలకం పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎంపీ మినిస్టర్ల అధికారుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. దాదాపు ఇప్పటికిసంవత్సరంన్నర పూర్తి అయినా నేటికి బ్రిడ్జి నిర్మాణ నిధులు విడుదల చేయలేదు. పెండింగ్ లో పడిపోయి, సంబంధిత ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొరివి, బయ్యారం, డోర్నకల్, గార్ల మండలాలలకు చెందిన పలు గిరిజన గ్రామాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా వెంటనే ఈ బ్రిడ్జిని పంచాయితీ రాజ్ శాఖ నుండి రోడ్డు భవనాల శాఖకు బదిలీ చేసి సత్వర బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు గైకొనాలని, తెలంగాణ జన సమితి జిల్లా నాయకత్వన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి నివాసంలో కలిసి, బ్రిడ్జి స్థితి గతులను మరియు ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, పలు మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న ఈ బ్రిడ్జిని పూర్తి చేసే విధంగా తగు చర్యలు గైకొనవల్సిందిగా లేఖ ద్వారా విజ్ఞప్తి చేయగా, వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా తన వంతు సహాకారాన్ని అందించి సకాలంలో పూర్తి చేయడానికి తగు చర్యలు గైకొంటానని హామి ఇచ్చినట్లుగోపగాని శంకర్రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గిన్నారపు మురళీతారక రామారావు రాష్ట్ర పార్టీ



పౌండర్ మెంబర్ భట్టు రాజేందర్ నాయక్ కన్వీనర్, జిల్లా యువజన సమితి, తెలిపారు. వీరితోపాటు మాజీ ఇల్లందు ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కూడా పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎల్లేని...

పానగల్లు మండలం రిపోర్టర్ 03(నిజం చెపుతాం) పానగల్ మండలం రేమద్దుల గ్రామంలో బిజెపి నాయకులు మరియు కొల్లాపూర్ కొల్లాపూర్ బిజెపి ఇన్చార్జి అయినటువంటి సుధాకర్ రావు గారు గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామం నుండి వయా రేమద్దుల మీదుగా సింగోటం వరకు వెళ్తున్న ప్రధాన రహదారి పనులను సుధాకర్ రావు గ్రామ మండల పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. రోడ్డును నాణ్యతతో నిర్మించాలని త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు సుందర్ రెడ్డి గంధం ప్రవీణ్ నరేందర్ రెడ్డి నందకుమార్ బరిగల తిరుపతయ్య మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది



## మేఘన్న అభయహస్తం అంద జేత



రేవల్లి మండల రిపోర్టర్ 03 (నిజం చెప్పుతాం) రేవల్లి మండలం, గ్రామం ఎద్దుల తేజ తండ్రి ఆంజనేయులు 14 సంవత్సరాలు ఆరోగ్యం బాగలేక చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని వాడల పర్వతాలు రెవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డికి విషయం చెప్పగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన తేజ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్ యాదవ్, సుధాకర్ యాదవ్ కూర చందు, ఊళ్లేందుల సైదులు, మ్యాదరామోని కృష్ణయ్య, కట్టేకల వెంకటస్వామి, మ్యాదరామోని బాలయ్య, మ్యాదరామోని మల్లేష్, అంకురి రాములు, జింకల శ్రీను, కుంటోళ్ల బాలయ్య, ఎద్దుల దేవేందర్, ఎద్దుల శ్రీను, కాళ్ళ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేయి గొంతుకలు గోడపత్రిక విడుదల



రేవల్లి మండల రిపోర్టర్ 03 (నిజం చెపుతాం) రేవల్లి మండలం బండరాయిపాకుల గ్రామంలో మిద్దె నర్సింహా అధ్యక్షతన లక్ష డప్పులు వేయి గొంతుకలు గోడ పత్రిక విడుదల చేయడం జరిగింది. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డబ్బులు వేయి గొంతుకలు భారీ బహిరంగ సభకు ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రేవల్లి మండల కన్వీనర్ పూర్ణకంటి కిరణ్, సీనియర్ నాయకులు రవీందర్, సిపియుఎస్ఐ మిద్దె రాములు, మిద్దె శ్రీరాములు, బాలరాజు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సివిల్ జడ్జి




గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 3 సోమవారం (నిజం చెబుతం)గోపాల్ పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా అన్ని రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జిల్లా లీగల్ సెల్ అధికారిని, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రజనీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ జాన్సీ మేడం, డాక్టర్ మంజుల, స్థానిక వైద్యాధికారిని కృష్ణకుమారి డాక్టర్ చాంద్ పాషా, సిహెచ్ఓ, సిద్దగౌడ్, ఎమ్మెల్ హెచ్ పి. వైద్యాధికారులు, మరియు వనపర్తి క్యాన్సర్ నిర్ధారణ సిబ్బంది, ఆశ కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు హాజరు కావడం జరిగినది

## ప్రజావాణి లో ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకున్న బాధితులు,




**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 03 (నిజం చెపుతాం)ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 11 మంది భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. నేడు ప్రజావాణిలో మొత్తం 11 ఫిర్యాదులు, 01, భూ ఫిర్యాదులు 09, పరస్పర గొడవలు 01, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 03 (నిజం చెపుతాం)1-19 ఏళ్ళ వయసున్న పిల్లల్లో అనారోగ్యానికి, రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, ఫిబ్రవరి 10న అటెండెన్స్ సమయంలోనే విద్యార్థులకు ఈ మాత్రలు తినిపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. అవసరమైన మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 10న ఏదైనా కారణం చేత మాత్రలు వేసుకోకుండా మిగిలిపోతే అలాంటి వారిని ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు గుర్తించి మాత్రలు తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ టాబ్లెట్ వేసుకోవడంలో ఏ ఒక్క విద్యార్థి దూరం కాకూడదని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం టాబ్లెట్లు అందించాలన్నారు. 1 నుంచి 2 ఏళ్ల వయస్సు లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర, 2-3 సంవత్సరం పిల్లలకు 400 ఎంజి ఒక మాత్ర చూర్ణం చేసి అంగన్వాడీ కేంద్రాల్లో తినిపించాలన్నారు. 4 నుండి 19 ఏళ్లు వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో, హాస్టల్ , గురుకుల, కే.జి.బి.వి ల్లో ఒక మాత్ర 400 ఎంజి మందును దగ్గరుండి తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అంగన్వాడీ టీచర్లు, పాఠశాల, కళాశాల స్థాయిలో సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ మాత్రలు తినిపించే విధంగా బాధ్యతలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత, అనిమియా ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, పరిమళ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి తీరాలి...

**- గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల**
**-సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 03 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో తక్షణమే ఎస్సీ వర్గీకరణను చేయాలని డిమాండ్ చేస్తున్నాం. నేడు ఉదయము 11 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో వనపర్తి జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య ముఖ్యుల సమావేశము జిల్లా అధ్యక్షులు, బోరెల్లి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మరియు సువార్తమ్మ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, గద్వాల కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రతి మాదిగ ఉద్యోగి సంక నా డప్పు వేసుకొని ఈ నెల 7న హైదరాబాదులో ఎస్సీ వర్గీకరణ సాధనకై "లక్ష డబ్బులు-వేల గొంతులు మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శన" ఉదయం 11 గంటలకు ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహ వరకు ర్యాలీ నిర్వహించబడుతుందని ఈ ర్యాలీని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. మొన్నటికి మొన్న ఆగస్టు ఒకటి 2024న రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ చేసుకునే సంపూర్ణ అధికారం రాష్ట్రాలకే ఉన్నదంటూ ఇచ్చిన తీర్పుతో మన కులంలో ఒక వెలుగు వచ్చినట్లేనని భావించాం. తీర్పు వచ్చిన రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేస్తూ దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసే రాష్ట్రాల్లో మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే అవుతుందని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకునే స్వార్థపర నాయకులు ఇప్పటివరకు ఎస్సీల రిజర్వేషన్ను పెద్ద ఎత్తున వాడుకున్నటువంటి ఒక కులం నేటికీ ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడటం వాడుకుంటున్నటువంటి ఒక కులం నేటికీ ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడటం వలన జాప్యం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సువార్తమ్మ, జిల్లా సమన్వయకర్త గంధం గట్టయ్య, తగవల వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు బచ్చలకూర పరమేశ్వర్, జిల్లా అధ్యక్షులు గంధం భగవంతు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 03 (నిజం చెపుతాం) ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండలంలో వేల గొంతులు - లక్ష డప్పుల వాల్ పోస్టర్ల విడుదల



మిడ్జిల్ మండల్ 03(నిజం చెపుతాం) ఈనెల 7న హైదరాబాద్ లో జరగబోయే వేల గొంతులు-లక్ష డప్పుల భారీ సాంస్కృతిక ప్రదర్శన వాల్ పోస్టర్ల విడుదల ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుపడిగాళ్ల సురేష్ మాదిగ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి నేత్రుత్వంలో ఈనెల 07న ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ గారి విగ్రహం వరకు భారీ ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఈరోజు మిడ్జిల్ మండల కేంద్రంలో వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు గడ్డల విజయ్ మాదిగ, జిల్లా కార్యదర్శి శివ మాదిగ, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బుచ్చయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాలయ్య, మావిల్లా వెంకటయ్య, దేవయ్య, గణేష్ మాదిగ, డప్పు సంఘ అధ్యక్షులు కొమ్ము వంశీ, రవీంద్ర, రవి, మల్లేష్ దానయ్య, కృష్ణయ్య, యాదయ్య, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతులు లక్ష డప్పుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



పానగల్ మండలం రిపోర్టర్ 03 (నిజం చెపుతాం) పానగల్లు మండల కేంద్రంలో వేల గొంతులు లక్షల వాల్పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ పి, రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మయ్య గంధం హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చిన్నపిల్లల గుండె ఆపరేషన్ కొరకు మరియు వికలాంగుల హక్కుల కొరకు మాదిగల వర్గీకరణ కొరకు 30 సంవత్సరాల నుంచి పోరాటం జరుగుతూనే ఉంది. సుప్రీంకోర్టులో జస్టిస్ చంద్ర చూడు గారి ఆధ్వర్యంలో ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన కొందరు స్వార్థపరులు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరగబోయే వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాదిగ కృష్ణయ్య దశరథ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలు,సిసి రోడ్లు నిర్మించండి...



**- 20 ఏళ్ళుగా మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేడు**
**- బుద్ధారం గ్రామ ప్రజలు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 03 (నిజం చెపుతాం)ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బుద్ధారంలోని ఓ కాలనీ ప్రజలు.గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలోని బలరాంరెడ్డి కాలనీకి చెందిన ప్రజలు సోమవారం వనపర్తి జిల్లా కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభిని కలసి ఫిర్యాదు చేయడం జరిగింది... 20 సంవత్సరాలుగా బుద్ధారం గ్రామంలోని కాలనీలో ఇండ్లు కట్టుకొని దాదాపుగా 150 మంది జనాభా నివసిస్తున్నామని, ప్రభుత్వానికి ప్రతి ఇంటి నుండి ట్యాక్సీలు కట్టుకుంటున్నామని కనీసం త్రాగటానికి మంచినీళ్ళు వచ్చిరాని పరిస్థితి అన్నారు.. 20 ఏళ్లుగా ఎంతో మంది ప్రజా ప్రతినిధులు మారిన, అధికారులు మారిన మా కాలనీలో డ్రైనేజీలు,సిసి రోడ్లు లేకపోవడం బాధాకరమన్నారు. ఓట్ల కోసమే మా ఇంట్లో చుట్టూ తిరుగుతారని ఓట్లు వేసుకున్న తర్వాత ఒక ప్రజాప్రతినిధి గాని ఒక అధికారి గాని పట్టించుకోరని అన్నారు..డ్రైనేజీ లేక మురికి నీళ్లన్నీ రోడ్డు మీద వెళ్తాయన్నారు. రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని మాపై దయవుంచి మా కాలనీని పట్టించుకొని డ్రైనేజీలు,సిసి రోడ్లు వేయాలని జిల్లా కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు..ప్రజావాణిలోగ్రామానికి చెందిన కాలనీ వాసులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కొములయ్య, నరసింహ, రాములు, బొక్కలయ్య, తిరుపతయ్య, సురేష్, జయమ్మ, శివలీల, రాణి, బుచ్చమ్మ, ఇందిరమ్మ, ప్రభావతి

# వర్గీకరణ అడ్డుకున్న రాజకీయ పార్టీలకు సమాధి కడతాం ఎమ్మార్పీఎస్ నాయకులు



అనపర్తి నిజం చెప్తా న్యూస్ ఫిబ్రవరి 3 తూర్పుగోదావరి జిల్లా, వర్గీకరణ అడ్డుకున్న ఏ రాజకీయ పార్టీల కైనా సమాధి కడతామని ఎమ్మార్పీఎస్ నాయకుడు ధూల్ జయరాజ్ హెచ్చరించారు. ఆదివారం అనపర్తిలో దండోరా నాయకులతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ అని ట్యాంక్ బటన్ వద్ద జరుగు లక్ష డప్పుల చప్పుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అడ్డుకోవాలని చూసిన ఏ దుష్ట శక్తి సమాధి కడతామని అన్నారు. మాదిగల అంబేద్కర్ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఇంటికొక డప్పు చొప్పున లక్ష డప్పుల తో చప్పుడుతో కదం తొక్కలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నూతిక బాబురావు, పైడిమల స్వామి, బత్తిన ఆనందరావు కొమ్మర అబ్రహం, దాసరి రవికుమార్, డోకు బుర్ర రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత :మానవ హక్కుల పరిరక్షణ సంఘం

**- రాంజల చెరువులో పేరుకు పోతున్న చెత్త**
**- కఠినమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు వినతి**




ఆదోని ఫిబ్రవరి 03 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) పట్టణంలో తాగునీటి చెరువుగా ఎంతో ప్రసిద్ధిగాంచిన రాంజల రోజు రోజుకు చెత్త చెదారంతో నిండి పోతుందని అధికారులు చెరువు రక్షణ కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో.సోమవారం కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది మానవ హక్కుల పరిరక్షణ సంఘం సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం మున్సిపల్ అధికారులు చెరువును శుభ్రపరచడం జరిగిందని అయినప్పటికీ కొంతమంది ప్రజలు చెరువులో వ్యర్థాలను అలాగే పడేయడంతో చెరువు మళ్ళీ చెత్త చెదారంతోను పిచ్చి మొక్కలు నిండుకొని పోయిందని చెరువును శుభ్రపరచాలని అదే విధంగా అక్కడ బోర్డును కూడా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు అలాగే సిసి కెమెరాలను ఏర్పాటు చేసి చెత్త వేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు దానికి కమిషన్ మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు సురేష్ కుమార్ జిల్లా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ దయచేసి ప్రజలు త్రాగునీటి చెరువులో వ్యర్థాలను పడేసి తాగునీటిని కలుషితం చేయవద్దని ప్రజలను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మీడియా కోర్డినేటర్ కన్నా రాజశేఖర్ సభ్యులు కిరణ్ రమేష్ మహేష్ ఉసేని తదితరులు పాల్గొన్నారు

# స్వతంత్ర ఎమ్మెల్సీఅభ్యర్థిగా జీవి సుందర్ పోటీ...

**- పట్టభద్రుల సమస్యలపై ప్రాధాన్యం ..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 3 :-ఫిబ్రవరి 3 ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల స్వతంత్ర అభ్యర్థిగా జీవి సుందర్ పోటీ చేయనున్నారు. ఈ విషయాన్ని సుందర్ తండ్రి అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ సోమవారం కాకినాడలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా హర్ష కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత, గత ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసే హామీలు ఇచ్చాయన్నారు. తాను తొలి నాటి నుంచి అన్యాయాన్ని ప్రశ్నించేతత్వం ఉండడంతో తన రెండవ కుమారుడు సుందర్ను పట్టబద్రుల స్థానానికి పోటీలో నిలిపానన్నారు. ప్రజలు, పట్టభద్రుల తరపున సమస్యలను సుందర్ మండలిలో తన వాణిని వినిపిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి జీవి సుందర్ మాట్లాడుతూ తన ముందు పని చేసిన వారి గురించి తెలుసుకున్నానని వారు ఉద్యోగ సమస్యలపైనే మాట్లాడారే తప్పా పట్టభద్రుల గురించి ప్రస్తావించలేదన్నారు. తాను సొంతంగా పట్టభద్రులకు



ఉపయోగపడే మేనిఫెస్టోను తయారు చేసుకున్నానని విద్యా, ఉపాధి, హామీలపై దృష్టి సారిస్తానన్నారు. త్వరలోనే నామినేషన్ వేస్తారని సుందర్ చెప్పారు. ఇంతకుముందు సీఎంలు పనిచేసిన చంద్రబాబు, జగన్ ఇద్దరు నిరుద్యోగులను, పట్టభద్రులను మోసం చేశారన్నారు. తనను గెలిపించాలని సుందర్




అభ్యర్థించారు. అనంతరం మేనిఫెస్టో కాపీని విడుదల చేశారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు తాళ్లూరు రాజు, నాయకులు బొజ్జా ఐశ్వర్య, నేతల హరిబాబు, కాశీ లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద "ఆదియోగి" విగ్రహం...

**- శిల్పి పెద్దరాఘువ ఆధ్వర్యంలో ద్వారపూడిలో నిర్మాణం..**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా):ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధిగాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఆంద్రా, తెలంగాణ రాష్ట్రాల్లోనే అతిపెద్ద ఆదియోగి విగ్రహాన్ని నిర్మించారు. 60 అడుగుల ఎత్తు 100 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని అద్భుతంగా తీర్చి దిద్ద నున్నారు. మహాశివరాత్రి (ఈనెల 26) రోజున ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు ఈసా యోగా కేంద్రంలో 112 అడుగుల ఎత్తు 82 అడుగుల వెడల్పుతో నిర్మించిన విగ్రహం భక్తుల ఆదరణ విశేషంగా పొందుతుంది. ఆ విగ్రహం రూపంలోనే ద్వారపూడిలో బిక్కవోలు మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి పెద్ద రాఘువ బృందం పదినెలలు పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని



రూపొందించారు. పూర్తిగా సిమెంట్ తో సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ విగ్రహాన్ని నిర్మించినట్లు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు తెలిపారు. ఇప్పటికే ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అరుదైన శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పదుల సంఖ్యలో ఆలయాలు రూపుదిద్దుకున్నాయి. భక్తుల ఆదరాభిమానాలు పొందుతున్నాయి. ఇప్పుడు ఈ ఆదియోగి విగ్రహం ద్వారా ఈ ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకొనుంది. ద్వారపూడికి చేరుకోవడానికి, మండపేట మండలంకు సంభందించిన గ్రామాల ప్రజలు, రాజమహేంద్రవరం పరిసర ప్రాంత ప్రజలు చేరుకోవడానకి రమారమి సుమారు 20 కిలోమీటర్లు దూరం వర్తిస్తుందని ఆలయ గురుస్వామి ఎస్ ఎల్ కనకరాజు తెలిపారు. ద్వారపూడి ఆలయ కమిటీ అనపర్తికి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో సామర్లకోట కెనాల్ రోడ్ ను ఆనుకుని ఈ ఆలయం ఉంటుందని ఆయన వివరాలు తెలిపారు.

# ఏలూరు నగరపాలక సంస్థలో డిప్యూటీ మేయర్ల ఎంపిక

**- ఏకగ్రీవంగా ఎంపికైన పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా):ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, ఏలూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లుగా 30వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు, 47వ డివిజన్ కార్పొరేటర్ వందనాల దుర్గాభవాని లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఏలూరు నగరపాలక సంస్థ సమావేశపు హాలులో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ప్రిసైడింగ్ అధికారి పి . ధాత్రిరెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ల ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఏలూరు నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న రెండు డిప్యూటీ మేయర్ స్థానాలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ఎన్నిక ప్రక్రియ జరిగడంతో కార్యక్రమానికి 30 మంది కార్పొరేటర్లు హాజరయ్యారు. ఏలూరు నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న రెండు డిప్యూటీ మేయర్ స్థానాలకు 30వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు, 47వ డివిజన్ కార్పొరేటర్ వందనాల దుర్గాభవాని లు నామినేషన్లు



దాఖలు చేశారు. 30వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు ను డిప్యూటీ మేయర్ పదవికి 36వ డివిజన్ కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి ప్రతిపాదించగా, 12 వ డివిజన్ కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు బలపరిచారు. 47వ డివిజన్ కార్పొరేటర్ వందనాలు దుర్గాభవాని ని డిప్యూటీ మేయర్ గా 37 డివిజన్ కార్పొరేటర్ పృధ్వి శారద ప్రతిపాదించగా 28వ డివిజన్ కార్పొరేషన్ తంగిరాల అరుణ బలపరిచారు. ఇతర కార్పొరేటర్లు ఎవరూ నామినేషన్లు దాఖలు చేయని కారణంగా డిప్యూటీ మేయర్లుగా ఎంపికైన పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని లు డిప్యూటీ మేయర్లు గా ఎంపికైనట్లు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ప్రకటించి వారికి ధ్రువపత్రాలను అందించారు. ఈ సందర్భంగా పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని లను ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగర మేయర్ షేక్ నూర్జహాన్, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్. పెదబాబు, సహచర కార్పొరేటర్లు అభినందించారు. ఈ.కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, అదనపు కమీషనర్లు, స్థానిక నగర పాలిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# మాదక ద్రవ్యాల అక్రమ కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్న...?**
**- లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి...**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి):దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా కట్టడికి కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో గత 5 ఏళ్లలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించి ప్రత్యేకంగా ఎలాంటి సర్వే చేయలేదని, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో మాదక ద్రవ్యాల సీజ్‌లకు సంబంధించి అన్ని డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల నుండి సమాచారం సేకరిస్తుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఓడరేవులలో రూ.11,669 కోట్ల విలువైన మాదక దవ్యాలను సీజ్ చేయగా, దేశవ్యాప్తంగా రూ.1.03 లక్షల కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను సీజ్ చేశామని, ఆంధ్రప్రదేశ్ లో 21,048 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. మాదక




ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాల పట్ల అవగాహన కల్పించడంతో ఆధ్యాత్మికత వైపు యువతను మళ్లించేలా చైతన్య పరిచేందుకు వీలుగా ఎన్.సి.బి మిషన్ స్పందన్ తో పాటు మరో ఐదు సంస్థలతో కేంద్ర ప్రభుత్వం ఎం.ఓ.యు కుదుర్చుకుందని మంత్రి స్పష్టం చేశారు. 2021-22 సంవత్సరంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆంధ్ర, ఒడిశా సరిహద్దులో గంజాయి తోటలను నాశనం చేయడానికి 'పరివర్తన' ఆపరేషన్ ప్రారంభించబడిందని, పంట నాశనం ఆపరేషన్ 8 దశల్లో చేపట్టి, రూ. 9250 కోట్ల విలువైన 7552 ఎకరాల్లో గంజాయి ధ్వంసం చేసి, 17,278 మందిని ఎన్ డి పి ఎస్ చట్టం కింద అరెస్ట్ చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలు,




బానిసలుగా మారితే తదుపరి పర్యవసానాలపై విద్యార్థులు వారి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు, అలాగే ప్రతి ఏటా జూన్ 26న మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎన్.ఎఫ్.సి.డి.ఏ మార్గదర్శకాలలో సూచించిన విధంగా మాదకద్రవ్యాల బారిన పడిన వారిని ఆదుకునేందుకు నేషనల్ ఫండ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ డ్రగ్ అబ్యూజ్ కింద రూ. 2.09 కోట్లు మంజూరు చేసినట్లు అడిగిన ప్రశ్నలకు కేంద్ర సహాయ మంత్రి బదులిచ్చారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# మార్చి 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్..

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి పచ్చిమ గోదావరి జిల్లా):ఉమ్మడి పచ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం మార్చి 8వ తేదీ 2025 న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, వాహన ప్రమాద బీమా కేసులు, కుటుంబ వివాదాలు, చిట్ ఫండ్స్ వివాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్




బకాయిల కేసులు, మున్సిపల్ ఆస్తి మరియు నీటి పన్నుల కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి శనివారం అన్ని కోర్టులలో ప్రీ లోక్ అదాలత్ సిటింగ్స్ నిర్వహిస్తున్నారని, మరియు పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ప్రతిరోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వ నిర్వహిస్తున్నారని ఏలూరు కోర్టు పరిధిలోని కేసులనే కాకుండా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఇతర కోర్టుల పరిధిలోని కేసులను కూడ ఆన్లైన్ విధానం ద్వారా ఈ మధ్యవర్తిత్వం ద్వారా హాజరై తమ కేసులను రాజీ చేసుకోవచ్చునని ఆయన అన్నారు. ఈ కేసులలో సమస్యలు ఎదురైన 08812-224555 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని ఆయన తెలిపారు. గత డిశంబరు 14వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అధాలతో వివిధ కేసులకు సంబంధించి 5,616 కేసులను పరిష్కరించుకొని కక్షిదారులు విముక్తి పొందారని, ఆదే విధంగా 2025 మార్చి 8వ తేదీన జాతీయ లోక్ అధాలత్ కు 3,746 కేసులను పరిష్కారానికి మధ్యవర్తిత్వం ద్వారా గుర్తించారని తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో గల 11 మండల లీగల్ సర్వీసెస్ కమిటీలతో కూడా కేసులను పరిష్కరించుకోవడానికి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అదే విధంగా ఇంకా కక్షిదారులు ఎవరైనా ఉంటే వారు కూడా మార్చ్ 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అధాలత్ లో పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు. కక్షి దారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఇది మధ్యతరగతి ప్రజలకు ఊరట నిచ్చే బడ్జెట్ : మల్లాడి హర్షం



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 3 :- కాకినాడ: 2025 - 26 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ బడ్జెట్ అంటూ జనసేన నాయకులు మల్లాడి రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. రైతులు, మహిళలు, మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ రూపొందించారన్నారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోందన్నారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుందని చెప్పారు. 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని అన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతిని ఆర్థికంగా బలోపేతం చేస్తాయని చెప్పారు.పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామమని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఈ అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో “జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 3 :-...కాకినాడ సాధారణ ప్రభుత్వ ఆసుపత్రిలోలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సంధర్భంగా డా శైలజ గారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ” జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సంధర్భంగా ఆరోగ్య సంరక్షణలో మహిళా వైద్యులు చేసిన అమూల్యమైన సేవలను గుర్తించడానికి ఈ రోజు అంకితం చేయబడింది అని అన్నారు. వైద్యపరమైన పురోగతి, రోగుల సంరక్షణ మరియు ప్రజారోగ్య మెరుగుదలకు అవిశ్రాంతంగా దోహదపడుతున్న దేశవ్యాప్తంగా ఉన్న మహిళా వైద్యులను స్మరించుకోవడానికి మరియు అభినందించడానికి ఇది మంచి రోజని అన్నారు . డా యేరూష మాట్లాడుతూఈ రోజు వైద్య వృత్తిలో మహిళలు పురుషుల కు ధీటు గా తమ వైద్య సేవలను సమర్ధవంతంగా నిర్వహించటం గర్వించదగ్గ విషయం అని అన్నారు .డా శైలజ మాట్లాడుతూ”ప్రారంభ జాతీయ మహిళా వైద్యుల




దినోత్సవాన్ని ఫిబ్రవరి 3, 2016న జరుపుకున్నారు అని, 1849లో యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య పట్టా పొందిన మొదటి మహిళ అయిన డాక్టర్ ఎలిజబెత్ బ్లాక్‌వెల్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ పవిత్రమైన తేదీని ఎంచుకున్నారని తెలిపారు వైద్య వృత్తిలో ఉన్న మహిళలు, ఆరోగ్య సంరక్షణ రంగంలో భవిష్యత్ మహిళలకు మార్గం సుగమం చేయాలని,.సాంప్రదాయకంగా పురుషులు ఆధిపత్యం వహించే రంగాలలో లింగ అడ్డంకులను అధిగమించడం నుండి, ఆరోగ్య సంరక్షణలో మార్గదర్శక పరిశోధన మరియు అభివృద్ధి వరకు, మహిళా వైద్యులు ముఖ్యమైనపాత్ర పోషిస్తున్నారు, ఎక్కువ మంది మహిళలను మెడిసిన్ తీసుకోవడానికి ప్రోత్సహించడానికి మరియు సమాజంలో సానుకూల మార్పులను ప్రేరేపించడానికి ఇది ఒక గొప్ప రోజు అని అన్నారు. ఈ కార్యక్రమం లో డా శ్రీవల్లి డా సిరాజ్ డా నాగేంద్ర డా. చైతన్య భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామ అభివృద్ధికి ఆయువు పట్టు పంచాయతీ ప్రణాళికలు



## - మండల పంచాయతీ విస్తరణ అధికారి యంఎస్ఎన్ రెడ్డి

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):ప్రతీ గ్రామ పంచాయతీలకు ఆయువు పట్టు అయినగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు ముఖ్యమని పెదపూడి మండల పంచాయతీ విస్తరణ అధికారి యంఎస్ఎన్ రెడ్డి అన్నారు.కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం 2025ు26 స. రమునకు ముందస్తుగా అంచనా బడ్జెట్ ను పెదపూడి మండలం కరకుదురు గ్రామపంచాయతీ గ్రేడ్ 1 కార్యదర్శి శ్రీ భోగరాజు .ప్రసన్న ఆంజనేయులు జిల్లాలోనే ముందుగా తయారుచేసి పెదపూడి మండలం లోనే కాకినాడ జిల్లాలో మొదటి సారిగా తయారు చేసి ప్ర ప్రథమంగా నిలిచారని ఆయన తెలిపారు. మండలంలో పంచాయతీలా విస్తరణాది కారి ఎంఎస్ఎన్ రెడ్డి, పరిపాలనాదికారి శ్రీమద్దూరి శ్రీనివాస్ కి జిపిడిపి పైలు అందచేశారని ఆయన తెలిపారు. కరకుదురు గ్రామపంచాయతీ వచ్చే స్వంత ఆదాయములు ఎన్ ఆర్ ఈ జి ఎస్ నుండి వచ్చే మ్యాచింగ్ గ్రాంట్స్ తో కలిపి ఆదాయం రు 1,16,82,510/- గాను...అంచనా ఖర్చులు రు. 1,04,42,298/- మిగులుబడ్జెట్ రు... 12,4,212/-గా మొదటి ప్రజా గ్రామసభలో ఆమోదించిన బడ్జెట్ మండలం నకు సమర్పించారని తెలిపారు.ముందుగా గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులతో కుడి వార్డు సభ్యులతో గ్రామ %శీ% లో వున్నా లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో గ్రామంలో పర్యటించి ముఖ్యమైన అవసరమైన నీడ్స్ ను గుర్తించి అలాగే అక్కడ సామాజిక పఠం ముగ్గులతో వేసి, పంచాయతికి రావలసిన స్వంత ఆదాయ వనరులు గుర్తించి, ఇతర అధికారులనుండి, స్థానిక నియోజకవర్గం యంమ్మెల్యే నుండి వచ్చు గ్రాంట్స్, ఎన్ఆర్ఈజిఎస్ నుండి వచ్చు మ్యాచింగ్ గ్రాంట్స్ కలిపి మొదటి గ్రామసభలో ఆదాయం ఖర్చులు బేరీజు వేసుకొని ముఖ్యమైన పనులకు, ఏబీసీ అనే వర్గీకరణ ద్వారా ముఖ్యమైన.. తప్పనిసరి.. అవసరమైన..పనులుగా విభజించి అమోధించి సంకల్పం తీసుకొంటారని ఈఓపిఆర్ఆర్డి రెడ్డి వివరించారు. తదుపరి గ్రామపంచాయతీ లో కార్యదర్శి ఆధ్వర్యం లోఫ్ర%శీ% ట్ లైన్ వర్కర్స్ ను నియమించి, ముఖ్యంగా ఉన్న తొమ్మిది తీమ్స్ లో ఒకదానిని తప్పని సరిగా సెలెక్ట్ చేసుకొని ఆయా థీమ్ కు సంబందిన పనులు చేపట్టి గ్రామభివృద్ధి చేపట్టాలని, మొదటి గ్రామ సభలో ఆమోదించిన డ్రాఫ్ట్ ప్రతిని స్రు ట్నీ చేసుకొని రెండవ ఫైనల్ గ్రామ సభలో ఆమోదించి మండాలానికి సమర్పించిన తరువాత అక్కడ పెదపూడి మండల ఎంపీడీఓ, ఈఓపిఆర్డి, ఏఈపిఆర్, ఏఈ ఆర్డబ్ల్యూ ఎస్, ఏపిఓ ఎన్ ఆర్ ఈ జి ఎస్ లు పరిశీలించి సంతకములు చేసిన తదుపరి ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈఓపిఆర్డి ఎం.ఎస్.ఎన్ రెడ్డి తెలియచేశారు.

# మత్స్యకార కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

కాకినాడ, ఫిబ్రవరి 3 (నిజం ప్రతినిధి): తొండంగి మండలంలోని మత్స్యకార కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ షాన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం కాకినాడ కలెక్టర్ మత్స్యకార నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొండంగి మండలంలోని 16 గ్రామాల్లో సుమారు 5000 మంచిగా కుటుంబాలు నిర్వహిస్తున్నాయన్నారు వీళ్ళకు వేటా ప్రధాన జీవనోపాధి అన్నారు. ప్రస్తుతం బండికి మండలంలో దివిస్ ఫార్మసీ కంపెనీకి సంబంధించిన నిర్మాణ పనులు జరుగుతున్నాయి దీనికి సంబంధించి మత్స్యకారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కుటుంబాలకు దివిస్ ఫార్మసీ కంపెనీలో అర్హతలు తగ్గాలి ఇచ్చేలా కంపెనీ ప్రజలను చర్చిస్తామన్నారు. ఈ సమావేశం ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం దివిస్ కంపెనీ ఏర్పాటుపై మత్స్యకారులో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ఏర్పాటు చేసామన్నారు. ఈ కంపెనీ ఏర్పా టుపై వారికి అనేక భయాలు,అపోహలు, సందేహాలు అటు మచ్చగారులతోపాటు ఇటు సాధారణ ప్రజల్లో నెలకొన్నాయన్నారు. 16 గ్రామాల్లో నివసించే సుమారు 5 వేలు మత్స్యకార కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై సర్వే ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించామన్నారు. అలాగే ప్రభుత్వ



ఆదేశాల మేరకు త్వరలో స్కిల్ డెవలప్మెంట్ సర్వే కూడా ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం దివిస్ కంపెనీకి సంబంధించి ఒక పైప్ లైన్ ను సముద్రంలోకి వేయడం జరుగుతుందన్నారు. కిలోమీటర్ నర మేర ఈ పైపులను సముద్రంలోకి వేయడం జరుగుతుందన్నారు. సి బెడ్ లో ఆరు మీటర్ల లోతులో ఈ పైపింగ్ వేయడం జరుగుతుందన్నారు. ఆరో ప్లాంట్ పనిచేసే విధంగా ఈ పైప్ లైన్ పనిచేస్తుంది అన్నారు సాల్ట్ వాటర్ తీసుకుని ఆ నీటిని శుద్ధి చేసి అనంతరం దాన్నుంచి వచ్చే వేస్ట్ వాటర్ ను సముద్రంలోకి తిరిగి పంపిస్తుందన్నారు. ఈ పైపులైనుకు సంబంధించి లాభాలు నష్టాల పై మత్స్యకార నాయకులకు జిల్లా కలెక్టర్ వివరించారు. ఫ్యాక్టరీ వల్ల మచ్చు గారు కుటుంబాలకు వచ్చే ఉపాధి అవకాశాలు లాభాలు ఇతర అంశాలపై విలేకరులకు వివరించారు.

# సామర్లకోట కమిషనర్‌గా భావన...

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, సామర్లకోట మున్సిపల్ ఇండిపెండెంట్ ఛార్జ్ ఆఫ్ కమిషనర్ గా భావన నియమితులయ్యారు. ట్రైనింగ్ నిమిత్తం వచ్చిన ఆమెకు ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య బాధ్యతలు అప్పగించారు. ఐఏఎస్ శిక్షణలో భాగంగా ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇండిపెండెంట్ ఛార్జ్ ఆఫ్ కమిషనర్ గా భావన వ్యవహరిస్తారు.



# ఏపి ప్రభుత్వానికి 4 అంబులెన్స్ లు బహుకరించిన నటుడు సోనూ సూద్

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి):ప్రముఖ నటుడుగా వ్యవహరిస్తూ, నటుడుగా గుర్తింపు తెచ్చుకోంటు, అపద్బాండావుడిలా అందరిని ఆదరిస్తూ.. నడవడికలో నైజం, పేదవారికి సహాయ పడే నైట్రూత్వ నైజం ఆయన వ్యక్తిత్వం. ఏపీ సీఎం చంద్రబాబును నటుడుని “సూద్ ఛారిటీ ఫౌండేషన్” వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో చంద్రబాబు నాయుడుని కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ 4 అంబులెన్స్ లను బహుకరించిన విషయం తెలిపారు. ఈ సందర్భంగాసీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్ లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు.



అనంతరం నాలుగు అంబులెన్స్ లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్ ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు.

# అనపర్తిలో సాంసంగ్-25 మోడల్ ఆవిష్కరణ.. మొదటి ఫోన్ కొనుగోలు చేసిన సత్తి శ్రీనివాసరెడ్డి( మహా శీను)




అనపర్తి నిజం చెప్తా న్యూస్ ఫిబ్రవరి 3 తూర్పుగోదావరి జిల్లా నూతన శ్యాంసంగ్ %ూ%25 మోడల్ ను ఆవిష్కరించిన గోదావరి ఈస్ట్రాన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకరరెడ్డి అనపర్తి శ్రీ పావని ఎలక్ట్రానిక్స్ మొబైల్ షాప్ నందు సోమవారం ప్రముఖ శ్యాంసంగ్ కంపెనీ విడుదలచేసిన %ూ%25 సిరీస్ ను గోదావరి ఈస్టర్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ తమలంపూడి సుధాకరరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అనపర్తి నియోజకవర్గంలో తొలి ఫోన్ ను అనపర్తి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి(మహా శ్రీను)కి అందచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో శ్రీ పావని ఎలక్ట్రానిక్స్ ఎం డి సబ్బేళ్ల దొరబాబు, నల్లమిల్లి వెంకటరెడ్డి(జమ్మి),కర్రి వీరరాఘవరెడ్డి,డాక్టర్ ఆనంద్,మండా రామారెడ్డి,చీకట్ల బురయ్య,పావని రాముడు,పావని శివ తదితరులు పాల్గొన్నారు

# అధికారం  కోసం రెండు వర్గాలు మధ్య కుర్చీకోసం వాగ్వివాదం..

**- మణుగూరు 14 టైర్ల లారీ యూనియన్ ఎన్నికలు**
**- రసాబస గా మారిన ఎన్నికలు**
**- పాత వారు ఉండగా కొత్తవారిని ఎలా ఎన్నుకుంటారు అని ఒక వర్గం..**
**- పాతవారు పనిచేయడంలేదు అని కొత్త కమిటీ ఎన్నుకున్నట్లు ఒక వర్గం**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లారీ అసోసియేషన్ యూనియన్ ఆఫీసు వద్దా జరిగిన మీటింగ్లో అధ్యక్షతన పీరనాకి నవీన్  మాట్లాడుతూ పాత కమిటీ చేసిన తప్పిదాలను ఎత్తిచూపిస్తూ %శ్రీ%సోమవారం 14 టైర్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు...అధ్యక్షుడిగా దుగ్గిపూడి ఈశ్వర్ రెడ్డి,కార్యదర్శి తటవర్తి నాగభూషణం ను ఎన్నుకున్నారు.మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ , పోలమూరు రాజు, వీరేంకి  వెంకట గౌడ్ ,నక్క జీవ రత్నం, సుధాకర్ రెడ్డి నూతన కమిటీ కి శాలువాలతో గణంగా సన్మానించి కాంగ్రెస్ పార్టీ 14 టైర్ల లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు అండగా ఉంటుందని తెలియజేశారు..ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దుగ్గిపొడి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలక వర్గం లారీ ఓనర్ లకు లోడింగ్ విషయంలో మేనేజ్ మెంట్ (బొగ్గు కాంట్రాక్టర్ )తో టన్నుకు ఒక రేటు చెప్పిన ఒప్పందం కుర్చుకొని లారీ ఓనర్ లకు తక్కువ ధర ఇవ్వడం,లోడింగ్ విషయంలో తనకు అనుకూలంగా ఉన్నవారికి త్వరగా లోడింగ్ అనుమతి ఇవ్వడం,పర్సంటేజ్ లతో అధిక డబ్బు వసూళ్ళ చేయడం, యూనియన్ లోని డబ్బును పక్కదారి పట్టించడం వంటి అనేక రకాల సమస్యలు ఉన్నాయని తెలిపారు..అటువంటి వాటిని పులిస్టాప్ పెట్టి, ఓనర్లనందరిని సమాన దృష్టి తో చూస్తానని ఏ అవకతవకలు జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో తెపర్ల శాంత కుమార్, షేక్ బాషా, షేక్ అబ్దుల్ హకీం ,పల్లపోతు సాంబశివరావు, చిమ్మల రమేష్, వంకా మల్లేష్, వాసం సంజీవ్, చప్పిడి రమణ, చిమ్మల మహేష్, కుందేటి జార్జి చక్రవర్తి, కనపర్తి బనాకర్, నాగెల్లి దేవేందర్, వై రమేష్, పి రాము, స్వప్న వి వెంకన్న సత్యం, ఎండి రహీం పాషా, కాంగ్రెస్ నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, శివ సైదులు, నగేష్ నాయుడు, సీనియర్ నాయకులు బూర్గుల నరసయ్య, సుబ్బారెడ్డి, గణేష్ రెడ్డి, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## శభాష్ పోలీస్ సార్ అంటున్న :శింగనమల ప్రజలు



నిజం చెపుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఫిబ్రవరి 3 ఎవరైనా ఏదైనా ఘటనలో చనిపోతే మృతుడి రక్త సంబధీకులు వచ్చేంత వరకు పోలీసులు వేచి ఉంటారు..కాని., అనంతపురం పోలీసులు మానవత్వంతో' వ్యవహరించి గుండెపోటుతో చనిపోయిన వ్యక్తికి ఆ నలుగురిగా నిలిచారు. శింగనమల మండలం రుషింగమయ్య కొండపై ప్రకాష్ అనే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందరిని విషయం తెలిసిన వెంటనే పోలీస్ లు స్పందించారని కొండ ఎక్కుతున్న సమయంలో గుండె పోటు,మృతదేహాన్ని స్ట్రైచర్ పై వుంచి కొండ కిందకి దించిన పోలీసులు108 సిబ్బందిఅనంతపురం చెందిన గుండ్ల ప్రకాష్ అనే వృద్ధుడు రుసింగమయ్య కొండ పై ఎక్కుతున్న సమయంలో హార్ట్ ఎటాక్ రావడంతో మృతి చెందాడుమృతదేహాన్ని కొండమీద నుంచి కానిస్టేబుల్ రామాంజనేయులు నరేష్ 108 పైలెట్ శివయ్య, టెక్నీషియన్ కేశవ మానవ దృక్పథంతో కొండ పై నుండీ క్రిందకు తీసుకొచ్చారు.

# నందిని విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన ఆత్మ కమిటీ సభ్యులు

బోనకల్. ఫిబ్రవరి 3. నిజం చెపుతా%శీ%: మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు నాయకత్వంలో నూతనంగా నియమింపబడిన ఆత్మ కమిటీ డైరెక్టర్లు , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మండల కాంగ్రెస్ నాయకులు కలిసి డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు ఆర్థిక, విద్యుత్ శాఖామాత్యులు భట్టి విక్రమార్క, సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి నందిని విక్రమార్క,ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసినారు . ఈకార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మాజీ జెడ్పిటిసి సుధీర్ బాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు , ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు తూటికుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మీనరసయ్య రావినూతల గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాల రామారావు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ రామపురం గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతి నారాయణ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనప్రియ కుమార్ పాల్గొన్నారు



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 418 అర్జీలు



నిజం చెపుతాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఫిబ్రవరి 3అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల నుంచి 418 అర్జీలు స్వీకరించామన్నారు. ఎలాంటి ఆలస్యం లేకుండా స్వీకరించిన అర్జీలను అధికారులతో విచారణ జరిపి త్వరగా పరిష్కరిస్తామన్నారు.

# మల్లిడి నర్సయ్య  పార్థివ దేహాన్ని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే లు,కందాళ, సండ్ర ,ఎమ్మెల్సీ మధు

పాలేరు ఫిబ్రవరి 3 నిజం చెప్పుతం న్యూస్,,కూసుమంచి మండలం చెగోమ్మ గ్రామం మల్లిడి నరసయ్య తెల్లవారుజామున స్వర్గ్యులైన విషయాన్ని తెలుసుకొని నేడు వారి స్వగృహంలో భౌతికయాన్ని సందర్శించి వారికి ఆత్మ శాంతి కలగాలని ప్రార్థిస్తూ.వారి కుమారులైన మల్లిడి రామలింగయ్య,మల్లిడి వెంకన్న, సత్యనారాయణ గార్లని పరామర్శించి వారిని ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకటయ్య జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్కూసుమంచి మండల అధ్యక్షులు వేముల వీరయ్య, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్,మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్,కొప్పుల ఉపేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, వద్యా బాలకృష్ణ,శ్రీను,జీవన్ వద్యా రాజేష్, సతీష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని అభినందించిన లింగాల రవికుమార్ గుంతేటి వీరభద్రం



తిరుమలాయపాలెం ఫిబ్రవరి 3 నిజం చెపుతాం న్యూస్,,సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన జాన్ వెస్లీని ఖమ్మం సిపిఎం కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మాల మహానాడు సీనియర్ నేత గుంతెటి వీరభద్రం శాలువాతో సత్కరించి అభినందించారు జాన్ వెస్లీ కెవిపిఎస్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దళితుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టుల కీలక సమస్యలపై ఉద్యమాలను నిర్మాణానికి ఎందుకు పూనుకోవటం లేదు, సిపిఎం పద్ధతులు పని విధానంలో వచ్చిన మార్పు అభివృద్ధి సాములైన అవగాహనలో వచ్చిన మార్పు, ఫాసిస్ట్ శక్తులు తెలంగాణలో బలపడకుండా ఉండాలంటే ప్రజల పక్షాన కమ్యూనిస్టులు ఉద్యమాలు జరపాలని అంటున్నారు నేడు రాష్ట్ర నేతగా పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తారని గుంతేటి లింగాల ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్. పార్టీ మండలం మహిళా నూతన కమిటీ ఎన్నిక.. మండల కన్వీనర్.. దొడ్డి






చర్ల ఫిబ్రవరి 3 (నిజం న్యూస్) చర్ల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు గారు అధ్యక్షతన నూతన మహిళ కమిటీని ఎన్నిక జరిగింది. బిఆర్ఎస్ మహిళా గౌరవ అధ్యక్షురాలుగా పోలూరు సుజాత, మహిళా మండల అధ్యక్షురాలుగా చింతల త్రివేణి, ఉపాధ్యక్షురాలుగా కుప్పాల సౌజన్య, కార్యదర్శిగా సందమల్ల వాణి, సహాయ కార్యదర్శిగా మేడిపల్లి వెంకటలక్ష్మి, కోశాధికారిగా మీడియం కృష్ణకుమారిని ఎన్నుకొన్నారుఈ సందర్భంగా దొడ్డి తాకారా మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఆరు గ్యారంటీలు హామీతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు గ్రామసభలు పెట్టి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇస్తామని ఎటువంటి న్యాయం చేయలేదని అన్నారు ప్రతి మహిళకు 2500 చొప్పున. కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు తులం బంగారం. రైతులకు రైతు భరోసా వచ్చిందని ఆశ చూపి ఇంతవరకు బ్యాంకుల్లో జమ చేయలేదని రైతులు బ్యాంకుల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతుకు రుణమాఫీ ఇప్పటివరకు పూర్తిగా చేయలేదని. ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆరోపించారు కార్యక్రమంలో కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు ఎస్టి అజీజ్ తడికల బుల్లబ్బాయి.ఎస్టిసెల్ కారం కన్నారావు, కుప్ప నిరంజన్, సృజన మహిళా కార్యకర్తలు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## ఏక్సలెంట్ ఈ.ఏం హై స్కూల్ లో వైభవంగా సమూహిక అక్షరాభ్యాసం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం స్థానిక ఎక్సలెంట్ ఈ.ఏం హై స్కూల్ లో సమూహిక అక్షరభ్యాస కార్యక్రమం వైభావంగా నిర్వహించారు.వసంత పంచమి వేడుకల్లో భాగంగా పండితుల మంత్రోచరణల మధ్య తలిదండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాస్యం చేయించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాను ఖాన్ గారు మాట్లాడుతూ జ్ఞానం వాక్కు విద్య మొదలైన శక్తులే సరస్వతి మాత అన్నారు.ఈ సందర్భంగా పిల్లలకు పలకలు పుస్తకాలు బహుకరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తలిదండ్రులు పాల్గొన్నారు.

# ఒక్క రోజు రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు..







చర్ల ఫిబ్రవరి 3 (నిజం న్యూస్) మండలంలో ఒక్క రోజే రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. సత్యనారాయణపురం డబల్ బెడ్ రూమ్. పెట్రోల్ బంకు మూలమలుపు వద్ద. భద్రాచలం వైపు నుండి వస్తున్న టాటా మ్యాజిక్ ను చర్ల వైపు నుండి వెళుతున్న ద్విచక్ర వాహనం. ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై చతీష్ గడ్ కుచెందిన గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. యువతీకి స్వల్ప గాయాలు అయ్యాయి ప్రథమ చికిత్స కోసం సత్యనారాయణపురం ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించారు తాలి పేరు ప్రాజెక్టు వద్ద రెండు మోటార్ సైకిల్ ఢీకొనడంతో అక్కడికక్కడే ఒక వ్యక్తి మృతి చెందాడు ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శతగాత్రులను మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భరత దేహాన్ని పోస్టుమార్టం కోసం చర్ల తరలించి పంచనామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు

## అంబర్ పెట్ డివిజన్ ప్రేమ్ నగర్ ఐస్ ఫ్యాక్టరీ గల్లీలో పర్యటించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: జనవరి03( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి కలుషిత మంచినీటి సమస్యని పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి సమస్యని వివరించి, సమస్య పునారావృతం కాకుండా నూతన మంచినీటి పైప్లైన్ కి కావలసినటువంటి చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్మెన్ రాజేష్, బిఆర్ఎస్ నాయకులు మోహన్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు

## ఏక్లాస్ ఖాన్ పేట పరిధిలోని వడ్డేవాడ గ్రామానికి ల వెంటనే భగీరథ నీటిని అందించాలని ఎమ్మెల్యే ఆదేశాలు

### - భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 3 వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎక్కడైనా సరే పైప్ లైన్ లీకేజి జరిగితే తక్షణమే స్పందించి లైకేజీలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. భైరంపల్లి గ్రిడ్ సెగ్మెంట్ లో వాటర్ సప్లై పుంపులు పదే పదే రిపేర్ అవుతున్న నేపథ్యంలో 19 గ్రామాలకు నీళ్లు సరఫరాలో తలెత్తుతున్న ఇబ్బందుల నేపథ్యంలో ఆ సమస్య పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండలాల వారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట అతి సమీపంలోని కేవలం ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న వడ్డేవాడ గ్రామానికి మిషన్ భగీరథ నీటి సౌకర్యం విషయాన్ని అధికారుల సమీక్ష సమావేశంలో ప్రస్తావించారు. వడ్డేవాడ గ్రామంలో కేవలం 22 కుటుంబాలు మాత్రమే ఉంటాయని పక్కనే ఉన్న గ్రామానికి ఎందుకు కనెక్షన్ ఇవ్వలేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను ప్రశ్నించారు. 600 మీటర్ల దూరం ఉంటుందని అధికారులు సమాధానం చెప్పగా వెంటనే వడ్డేవాడకు మిషన్ భగీరథ నీటి సౌకర్యాన్ని కల్పించాలని చిన్న గ్రామాన్ని అంత నిర్లక్ష్యం చేయడం తగదని అధికారులకు హితవు పలికారు.వెంటనే ఏర్పాటు చేయాలని యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఎమ్మెల్యే శంకర్ మిషన్ భగీరథ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్



,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇంట్ర) నాగేశ్వర్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సందీప్,అబ్దుల్ బారి,అన్ని మండలాల మిషన్ భగీరథ గ్రిడ్,ఇంట్రా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పాల్గొన్నారు..

## శారద విద్యానికేతన్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 ( నిజం చెపుతాం ) : – నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారదా విద్యానికేతన్ లో సోమవారం రోజు వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులచే సరస్వతీ పూజ, హోమం మరియు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. నూతనంగా అక్షరాభ్యాసం చేసిన చిన్నారులకు కరస్పాండెంట్ పూర్ణిమ పలకలు, స్కూల్ యూనిఫామ్ మరియు బహుమతులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పండగ విశిష్టత గురించి ప్రధానోపాధ్యాయురాలు నీరజ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హరిత, వరలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బీసీ యుద్ధభేరి సమావేశంలో రాజ్యం మనది

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 ( నిజం చెపుతాం ) : – రాజ్యాధికారం మనది అని బీసీలకు పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. వరంగల్ బీసీ యుద్ధభేరి విజయవంతం చేసిన బీసీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం మృత్తిదాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధ అని భూమన్న యాదవ్ లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు బీసీ యుద్ధభేరి బహిరంగ సభ వరంగల్ జిల్లా ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్లో లో జరిగిన బీసీ జేఏసీ యుద్ధభేరి బహిరంగ సభకి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఎంపీ ఆర్ కృష్ణయ్య యాదవ్తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అయ్యారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపిఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలందరూ ఏకం కావాలి అని రాజ్యాధికారం దిశగా బీసీలందరూ సమైక్యంగా నడవాలని అధిక జనాభా ఉన్న బీసీలు రాజకీయ రంగంలో ముందుకు సాగాలని అన్నారు అదేవిధంగా మాట్లాడుతూ బీసీలను చిన్న చూస్తున్న అగ్రవర్గాలకు బుద్ధి చెప్పాలని బీసీ లందరూ ఏకమై రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని బీసీల పేరుతో అది అగ్రవర్ణాలు అభివృద్ధికి ముందుకు వెళు తున్నారు బీసీలను అనుగదొక్కుతూ కాబట్టి బీసీలందరూ ఏకమై రాజ్యాధికారం దిశగా ముందుకు నడవాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా సభ వేదిక సమక్షంలో పిలుపునిచ్చినారు ఎమ్మెల్సీ తీర్మారు మల్లన్న సభ సమక్షంలో బీసీ నాయకులందరి ఐక్యంగా




ఉండి రానున్న ఎమ్మెల్సీ స్థానిక ఎలక్షన్లు ప్రతి ఒక్కరు బీసీలు పాల్గొని రాజకీయంలో ముందుకు పోవాలని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీలంతా ఐక్యమై బీసీల రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మన గొంతులను గట్టిగా లేవనెత్తి బీసీల రాజ్యం సాధించుకోవాలని దీనికోసం ప్రతి బీసీ నాయకుడు ముందడుగు వేసి ప్రజలను మేలుకొలిపి బీసీల రాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారు. రాజ్యం మనది రాజ్యాధికారం మనది అని బీసీలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు అందేల కుమార్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బోయిని తిరుపతి యాదవ్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు పాయవేనికి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ వార్డ్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ



శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ సోమవారం ఫిబ్రవరి 3( నిజం చెబుతాం న్యూస్ )కొండాపూర్ జిహెచ్ఎంసి వార్డు 104 సర్కిల్ నెంబర్ 20 ప్రజా పాలన సేవా కేంద్రం కార్యాలయంలో ప్రజల దగ్గర నుండి ఇందిరమ్మ ఇల్లు మరియు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను స్వీకరిస్తున్నారు చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల అప్లికేషన్స్ వార్డ్ ఆఫీసులో సమర్పిస్తున్నారు కోఆర్డినేటర్ పద్మ విలేకరులతో మాట్లాడుతూ ఇంకా వారం రోజుల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందనేసి పేర్కొన్నారు ఏఎంసీ శ్రవణ్ కుమార్, రఫీ ఆ బేగం, రూపా రెడ్డి ప్రజలతో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు

## కేంద్రం బడ్జెట్ ప్రకటనలో తెలంగాణ కి అన్యాయం పట్ల నిరసన ప్రదర్శన..

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 ( నిజం చెపుతాం ) : – కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ%శీ% ప్రకటించిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ట్యాంక్ బండ్ వద్ద ఆదివారం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తో పాటు మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ మరియు మిత్రబృందం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ విలువలను ఆచరించి అన్నీ ప్రాంతాల ను సమ దృష్టితో చూసి అభివృద్ధికి చేయూత నివ్వాలనే విధానం ను బిజెపి పార్టీ మరచి పోయి రాగ ద్వేషాలు చూపించడం శోచనీయం అని ఉదయ్ కిరణ్ అన్నారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం...

గండిపేట్, ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం): వసంత పంచమి పురస్కరించుకొని లంగర్ హౌస్ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ ఉదయ్ కుమార్, హైదరాబాద్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పూర్ణచందర్రావు, వినే సింగ్, తోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి, హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్షరాభ్యాస కార్యక్రమంలో స్థానికులతో పాటు చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## అనర్హులకే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు...

### - మాజీ సర్పంచ్ పద్మ జగదీష్

మాడ్గుల జనవరి 03(నిజం చెపుతాం) అనర్హులకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని మాజీ సర్పంచ్ పద్మ జగదీష్ అన్నారు.సోమవారం మాడ్గల మండల కేంద్రంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ ఫకిరతాండలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీల పేరుతో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల పేర్లను ఎంపిక చేశారని ఆమె ఆరోపించారు.ప్రభుత్వం నిర్ణయించినట్లు మొదటి విడతలో ఇండ్లు లేని వారిని గుర్తించి ఖాళీ స్థలం ఉన్నవారికి,పూరి గుడిసెలు ఉన్నవారికి ఇండ్లను కేటాయించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారినే ఎంపిక చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆమె అన్నారు.స్థానిక ఎన్నికలలో తమకు ఓటు వేసే వారికే ఇండ్లను కేటాయిస్తామని



ప్రలోభాలకు గురి చేస్తున్నారని విమర్శించారు.కమిటీ సభ్యులు పార్టీలకతీతంగా అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు.

## చైర్మన్,టిపిసిసి కార్యదర్శి లను కలిసిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు





మాడ్గుల ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన స్వామి బిక్కయ్య సోమవారం టిపిసిసి కార్యదర్శి సూదిని రామిరెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతంలను వేరువేరుగా హైదరాబాదులోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాండి పెంటయ్య, అన్నేబోయనపల్లి మాజీ సర్పంచ్ ఆమనగంటి రామ్ రెడ్డి, మాడ్గుల మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి వాహన దారుల ఇక్కట్లు తగ్గించండి..

### - బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముద్దంగుల మల్లేష్.

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 ( నిజం చెపుతాం ) : మదీనాగూడ,మంజీర రోడ్డులో సుమారు ఏడాది క్రితం మంజీరా పైపులైన్ నిర్మాణం కోసం రోడ్డును తవ్వారు. పైపులు వేసిన తర్వాత వివిధ కారణాలతో రోడ్డు నిర్మాణంలో జరిగిన జాప్యం కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముద్దంగుల మల్లేష్ పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ... రోడ్డు నిర్మాణానికి గత నవంబర్లో సుమారు రూ.4 కోట్లకు పైగా మంజూరయ్యాయి. హఫీజ్ పేట ఫ్లైఓవర్ నుంచి మై హోమ్ జ్యువెల్ వరకు సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇక్కడ పనుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజలు మరి ముఖ్యంగా వాహనదారులకు నిత్యం అవస్థలు తప్పడం లేదన్నారు. ఒకే మార్గంలో వాహనాలు రాకపోకలు సాగించాల్సిరావడం, కొన్నిచోట్ల పనులు జరుగుతున్నా అసంపూర్తిగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అని అన్నారు. ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే పాఠశాల బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లు ట్రాపిక్ లో నిలిచి గంటల కొద్దీ సమయం వృథా అవుతుందని ఆయన వాపోయారు. ముఖ్యంగా ఒక మార్గంలో వెళుతున్న వాహనాలకు రోడ్డు మధ్యలో ఎటువంటి ప్రమాద హెచ్చరికలు లేక ఎందరో ద్వి చక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పనులు తరగతి పెంచి పూర్తి చేయడంతో పాటు వాహనాలు సాఫీగా రాకపోకలు సాగించేలా కనీస ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకి విజ్ఞప్తి చేశారు.



# లంగర్ హౌస్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన...



గండిపేట్, ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం): 2025 బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్న బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరికి వ్యతిరేకంగా సోమవారం లంగర్‌హౌస్‌లో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లంగర్‌హౌస్ డివిజన్ ??అధ్యక్షులు శ్రీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో టిపిసిసి లీగల్ సెల్ న్యాయవాది ఎం.కమలాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జి ఉస్మాన్ అల్ హజ్రీ, రఘుపాల్ రెడ్డి, కూరాకుల కృష్ణ, చంటిబాబు, ఆకుల చంద్రశేఖర్, ఎల్లేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 3 నిజం చెపుతాం ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 7 న హైదరాబాద్ నడిబొడ్డున కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే వేల గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి మాదిగ జర్నలిస్టులు పిలుపునిచ్చారు. భారీ సాంస్కృతిక ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ తుంగతుర్తి మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా తో పాటు మాదిగ జర్నలిస్టులు మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఈ రోజున మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమానికి అన్ని కులాలు వివిధ పార్టీల్లో ప్రజాసంఘాలు కుల సంఘాలు సంఘీభావం తెలపడం చారిత్రాత్మకమన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా




తీర్పునివ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి వర్గీకరణ చేయాలని కోరారు. ఈ భారీ ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ శంకరం డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండగడుపుల లక్ష్మణ్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు ఎల్లయ్య,పోతురాజు వెంకన్న, ఇరుగు సైదులు, తడకమల్ల రవికుమార్,వంగాల వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండగడుపుల శ్రీనివాస్, మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్, నియోజకవర్గ అధ్యక్షులు పోలేపాక వీరమల్లు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల అంబేద్కర్, నూతనకల్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరశురాం, పోలేపాక అంజయ్య,ఆకారపు సైదులు,సామాజిక ఉద్యమ నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, కత్తుల నరేష్, మంగళపల్లి ఆనందరావు,కొండగడుపుల నవీన్, బొంకూరి నవీన్, లక్ష్మీకాంత్, రవిశంకర్,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యా హై స్కూల్ 20 వ వార్సికొత్సవం

**- హాజరు కానున్న పలువురు ప్రముఖులు**



శేరిలింగంపల్లి ఫిబ్రవరి 03 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి మండల పరిధిలోనీ అంజయ్య నగర్ లో గల విద్యా హై స్కూల్ 20 వ వార్సికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు, ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరువుతున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ త్రిమూర్తులు ఒక ప్రకటనలో తెలిపారు. మాదాపూర్ లోని సి సి అర్ టి లో నిర్వహించే ఈ వేడుకలకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పలువురు ప్రముఖులు హాజరువుతున్నట్లు అయన తెలిపారు.

# బూర్గుల తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సోమప్ప దేవాలయాన్ని మా గ్రామానికి కేటాయించాలి...

**- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ కి వినతి పత్రం అందించిన గ్రామ ప్రజలు.**

సూర్యాపేట జిల్లానేరేడుచర్ల ఫిబ్రవరి 3 ( నిజం చెపుతాం న్యూస్):బూర్గుల తండా గ్రామపంచాయతీ గ్రామ సరిహద్దులు మాకు కేటాయించాలిని జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ కి వినతి పత్రం అందించిన బూర్గులతండా గ్రామపంచాయతీ వాసులు సూర్యాపేట జిల్లా కలెక్టర్ అయ్యా మేము బూర్గుల తండా గ్రామ ప్రజలం 2019లో అప్పటి ప్రభుత్వం సోమవారం గ్రామపంచాయతీమా గ్రామం ఉండగా




అప్పటి ప్రభుత్వం బూర్గుల తండా గ్రామపంచాయతీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది మేము మా గ్రామ ప్రజలు బూర్గుల తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నాము మా చెరువు లో దేవ దేవుడై కొలువైన సోముప్ప దేవాలయం మీద పెత్తనం చెలాయిస్తున్న వారిని నిరోధిస్తూ మా హక్కులను మాకు కల్పిస్తూ మా సరిహద్దుల మీద స్వస్థత ఇస్తూ బూర్గుల తండా గ్రామ ప్రజలకు సహకరించాల్సిందిగా జిల్లా అధికారిగా మా గ్రామ ప్రజలు కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో బూర్గుల తండాగ్రామ ప్రజలు మాలోతు శ్రీనివాస్ నాయక్, నాగు నాయక్, తరుణ్ నాయక్, మాలోతు గోవిందు, మాలోతు అఖిల్, బజార్, సైదమ్మ, శంకర్ నాయక్, రమేష్ నాయక్, లావుడియా కోటి ,చందు, అనిల్ నాయక్, సైదా నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాడ్గుల మాజీ ప్రజా ప్రతినిధులు



మాడ్గుల ఫిబ్రవరి 03 ( నిజం చెపుతాం): మాడ్గుల మండల పరిధిలోని పెద్ద మాడ్గుల బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం పై నుండి పడి అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని చూసిన మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,సుద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహా,కొల్కులపల్లి మాజీ యంపిటిసి మొగుతాల పర్వతాలు గౌడ్ లు హైదరాబాద్ బయలుదేరుతూ మార్గ మధ్యలో పడి ఉన్న వ్యక్తిని గమనించి దేవరకొండ శ్రీనివాస్,పందుల మల్లేష్ గౌడ్ ల సహాయంతో మాడ్గుల ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అంబులెన్సు పిలిపించి వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని వైద్యులకు విన్నవించినట్టు వారు చెప్పారు.

# పెంచికల్ దిన్న వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖఅధికారి శ్రీధర్ రెడ్డి

**- 40 రోజులకే వరి పంటలోతల్లి కర్ర ,పిల్ల కర్ర ఈన డంజరుగుతుంది.**

**- వరి సీడ్ పార్కు కంపెనీకి సంబంధించిన చిట్టి రకం లోపం.**

**- ఈ సమస్యను ప్రభుత్వానికి నివేదిక పంపే శాస్త్రవేత్తలతో పరిష్కారం చేస్తామని తెలిపారు.**

నేరేడుచర్ల ఫిబ్రవరి 3 ( నిజం చెపుతాం న్యూస్)బీసూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖఅధికారి శ్రీధర్ రెడ్డి నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో వరి పొలాలను పరిశీలించడం జరిగినది. సీడ్ పార్క్ కంపెనీకి సంబంధించిన



చిట్టి రకాన్ని సాగు చేస్తున్న రైతుల పొలాలను సందర్శించడం జరిగినది. నవంబర్ చివరి వారం లేదా డిసెంబర్ మొదటి వారంలో నారు పోసుకున్న రైతులలో తల్లి కర్రలు పిల్ల కర్రలు ఈనడం జరుగుతున్నదిఈ సమస్యని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు సమస్య పరిష్కారం కొరకు శాస్త్రవేత్తలను పిలిపించడం కొరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని తెలిపారు. అదేవిధంగా కంపెనీ వాళ్ళని కూడా పిలిపించి రైతులకు తగిన న్యాయం చేసేటట్లు చర్యలు తీసుకుంటారని తెలిపారు. చలి కారణంగా కూడా ఈ రకంగా తల్లి కరలు పిల్లకరలు ఈనె అవకాశం ఉందని తెలిపారు సమస్య పరిష్కారానికి తగిన మోతాదులో నత్రజని, పొటాష్ ఎరువులను వాడాలని రైతులకు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలోనేరేడుచర్ల మండలం వ్యవసాయ అధికారి డా. షేక్ జావేద్ , కల్లూరు క్లస్టర్ ఏఈఓ స్నేహలత రైతులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# దివ్యాంగులకు 6000పెన్షన్ ఇవ్వాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 3 నిజం చెపుతాం దివ్యాంగులు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 6000 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషు కుమార్ కు వినతి పత్రాలు అందజేశారుఈ సందర్భంగా దివ్యాంగులకు సంఘీభావం తెలియ చేసిన తుంగతుర్తి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు 6000నెలవారి పెన్షన్ ఇస్తామని చెప్పి అధికారానికి వచ్చి సంవత్సరం దాటినా ఇంతవరకు ఇవ్వలేదని. ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమల రేవంత్ రెడ్డి స్పందించి దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగీభావం తెలియచేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్. అంగోతు నరేష్. పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ దివ్యాంగులాసంఘం నాయకులు గుండాలా కొమరయ్య. శ్రీరాములు. ఉప్పుల నాగమల్లు. %ఖ% వెంకటేష్. బొజ్జ సాయికిరణ్. గోపగాని వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞానసరస్వతీ దేవాలయంలో వసంతపంచమి వేడుకలు

హుజూర్ నగర్ ఫిబ్రవరి 3 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీ లో వేంచేసి ఉన్న శ్రీ జ్ఞానసరస్వతీ దేవాలయంలో వసంతపంచమి సందర్భంగా సోమవారం ఉదయం నుంచే భక్తులు అదిక సంఖ్యలో హాజరై సరస్వతీ దేవిని దర్శించుకున్నారు. సరస్వతీదేవిని పట్టువస్త్రాలు పూల మాలలతో అలంకరించి పంచామృతాలతో అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాముహిక అక్షరాభ్యాసాలు , మహిళా భక్తులచే లలిత సహస్ర పారాయణాలు ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో 10 వ తరగతి చదివే విద్యార్థులు సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ



అభివృద్ధి కమిటి చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మీ దయానంద్, అర్చకులు పురుషోత్తంశర్మ కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ శ్రేణులు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 3 నిజం చెపుతాం న్యూస్ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మంజు నాయక్ గృహంలో హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున మఠంపల్లి మండల అధ్యక్షులు మంజు నాయక్ చిట్యాల అమర్నాథ్ రెడ్డిపట్టణ వైస్ ప్రెసిడెంట్ కోల్లపూడి యోహాన్ హుజూర్నగర్ సోషల్ మీడియా ఇంచార్జ్ కోడి ఉపేందర్ యాదవ్ షేక్ ముస్తఫా. కొత్తూరు క్రాంతి. కందుకూరి రాము. అనీఫ్. మరియు మఠంపల్లి మండల నాయకులు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది

# నిధుల కేటాయింపులో తెలంగాణకు బిజెపి ప్రభుత్వం మొండి చేయి చూపించింది...

**- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అవిరెండ్ల నాగేంద్రబాబు.**

నేరేడుచర్ల ఫిబ్రవరి 3 హాలో ( నిజం చెపుతాం న్యూస్):కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని, పార్లమెంట్ సభ్యుల వైఫల్యంతోనే, బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు అవిరెండ్ల నాగేంద్రబాబు ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అనే పదమే ఉచ్చరించలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలనకు నిదర్శనం బడ్జెట్ అనే విమర్శించారు. బడ్జెట్ సామాన్యుడికి చేయూతను ఇవ్వాల్సింది పోయి పేదరికంలోకి నెట్టే విధంగా బడ్జెట్ ఉందని మండిపడ్డారు చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారిపై వార్షికాదాయం 12 లక్షలు దాటితే ఐటీ పంజా వేసి వారి జీవితాలను కుదేలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా పరిపాలనను కొనసాగిస్తే దేశం మారదని సామాన్యుల జీవితాలు మారవని హితవు




పలికారు. భారతరాజ్యాంగం లో పొందుపరిచిన విధంగా ప్రతి పౌరునికి సమాన అవకాశాలు సమాన హక్కులు బడ్జెట్ ద్వారా దేశ ప్రజలకు అందించాలని అభివృద్ధి సంక్షేమం సమపాలల్లో ఉండేలా బడ్జెట్ ను రూపకల్పన చేయాలని అన్నారు.

# గోదావరి జలాలకు కాల్వగండ్లతో ...రైతుల గోస

**- జాడ లేని... ఇరిగేషన్ శాఖ అధికారులు.**



తుంగతుర్తి ఫిబ్రవరి 3 నిజం చెపుతాంతుంగతుర్తి మండలానికి వారబంది పేరుతో కాలువల ద్వారా వస్తున్న ఎస్సారెస్పీ జలాలు... నేడు ఎవరికి బలం ఉంటుందో వారికి రాజ్యం లాగా... కొంతమంది రైతులు రామన్నగూడెం తండా నుండి బండ రామారం గుట్ట వరకు వచ్చే కాలువ రైతులు తమ భూములకు ఏకంగా కాల్వలు తీసుకోగా ...మరి కొంతమంది పెద్ద పెద్ద రాళ్లతో గండ్లు వేయడం కొంతమంది ఏకంగా కాలువని ఆక్రమించుకున్నారంటే పరిస్థితులు ఎంత దయనీయంగా మారిందో అర్థం కావచ్చు .బండ రామారం గ్రామ శివారులో ఉన్న భూములకు ఎస్సారెస్పీ జలాలు అందడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి, ఇస్తా రాజ్యాంగ ప్రవర్తిస్తున్న రైతులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు

## గ్రాండ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు


మొదటి బహుమతి మట్టపల్లి పల్లవి,పలవరం. జడ్పీహెచ్ఎస్


రెండవ బహుమతి.వాల్లపుదసు స్టాలిన్ మునగాల గురుకుల.నెమలిపురి కాలనీ


మూడవ బహుమతి. ఎస్.కె నజీమీన్ నడిగూడెం గర్ల్స్ హై స్కూల్

కోదాడ, ఫిబ్రవరి 03(నిజం చెపుతాం) కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ విజేతల పేర్లను సోమవారం సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ మీడియాకు వెల్లడించారు. ఈ గ్రాండ్ టెస్టులో ఆరు మండలాల నుంచి 95 మంది పదవ తరగతి విద్యార్థులు గ్రాండ్ టెస్ట్ లో పాల్గొన్నట్లుగా తెలిపారు. మొదటి బహుమతి జడ్పిహెచ్ఎస్ పాలవరం మట్టపల్లి పల్లవి, రెండవ బహుమతి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ మునగాల (నెమలిపురి కాలనీ) వల్లపు దాసు స్టాలిన్ , మూడవ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ నడిగూడెం షేక్ నజిమిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచినట్లుగా తెలిపారు.గ్రాండ్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించిన ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రఘు మాట్లాడుతూ... త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతుల అందజేయనున్నట్లు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు తెలిపారు.

## వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలోపలకల బలపాల పంపిణీ



కోదాడ, ఫిబ్రవరి 03 (నిజం చెపుతాం) వసంత పంచమి సరస్వతి దేవి జన్మదిన సందర్భంగా సోమవారం కోదాడ పట్టణంలోని నయా నగర్ అంగన్ వాడి ఒకటో సెంటర్ నందు వాసవి క్లబ్ విజయం కోదాడ ఆధ్వర్యంలో అంగన్ వాడి పిల్లలకు 20 పలకలు, బలపాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ జల్లా జనార్ధన్ రావు మాట్లాడుతూ. వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలకు దాతలుగా సహకరించిన ప్రకాష్ బుక్స్ ఫ్యాన్సీ స్టోర్ గాంధీ పార్క్ కోదాడ గెల్లి ప్రకాష్ రావు, మరియు శ్రీ విజయ కృష్ణ బుక్స్ ఫ్యాన్సీ దేవరశెట్టి చిన్న బ్రహ్మం వారు దాతలుగా సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ విజయం కోదాడ ప్రెసిడెంట్ జల్లా జనార్ధన్ రావు, సెక్రటరీ సోమిశెట్టి సతీష్, కోశాధికారి కనుమరలపూడి శ్రీహరి, అంగన్వాడీ టీచర్ మహబూబి, ఆయమ్మ మాండన్ మరియు పిల్లలు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



కోదాడ, ఫిబ్రవరి 03 (నిజం చెపుతాం) మాదారపు శ్రీనివాస్ డీజీఎం లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ సురేష్ మాట్లాడుతూ సరస్వతి దేవి ఆశీస్సులు పిల్లలందరికీ ఉండాలని కోరుకున్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని కోరుకున్నారు . విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి విషయాన్ని సృజనాత్మకత దృష్టితో చూడటం ఎంతో అవసరం అన్నారు. పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు. విద్యార్థులకు వసంత పంచమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న జరిగే లక్షల డప్పుకుల, వేల గొంతుల గోడపత్రికను ఆవిష్కరణ



నేరేడుచర్ల ఫిబ్రవరి 3 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రంలోని శివాజీ నగర్ నందు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డబ్బులు వేల గొంతులు గోడ పత్రికలను రిలీజ్ చేయడం జరిగింది. టౌన్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంజమూరి మల్లయ్య,ఎం .ఎస్. ఎఫ్. జిల్లా ప్రధనకార్యదర్శి యడవెల్లి చంద్రయ్య . మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను,ఇంజమూరి రాజేష్ ,టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య ,ఉపాధ్యక్షులు ఇంజమూరి వెంకన్న మాదిగ,ఇంజమూరి శ్రీకాంత్ ,ఇంజమూరి శంకర్ ,పాపట్ల నవీన్ ,ఇంజమూరి సైదులు,నందిపాటి నరసింహ ,ఇంజమూరి గణేష్ ,సిద్దపంగా రామక్రిష్ణ, ఇంజమూరి సాయి,మహిళా నాయకులు పాల్గొన్నారు,తధాంతరం కార్యవర్గ ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శిగా ఇంజమూరి శ్రీకాంత్ ,కార్యదర్శిగా నందిపాటి మట్టయ్య ,కార్యదర్శిగా ఇంజమూరి యల్లయ్య ,ఉపాధ్యక్షులుగా అమరవపు వెంకన్న ,అధికార ప్రతినిధిగా పాపట్ల నవీన్,కార్యవర్గ సభ్యులుగా ఇంజమూరి సురేష్ ,ఎన్నుకోవడం జరిగినది

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అరాచకాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ఫిబ్రవరి 3( నిజం చెబుతాం )ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న అక్రమాలు.. ప్రాథమిక కేంద్రానికి వచ్చే రోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్న సిబ్బంది.. ఫార్మసిస్ట్, వైద్యం సరిగా అందజేయకపోవడం సక్రమంగా మందుల పంపిణీ చేయకపోవడం పై నేడు ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉదయం 11 గంటలకు విచారణకు రానున్న వైద్య శాఖ ఉన్నతాధికారులు.. విచారణకు రానున్న అధికారులు డాక్టర్. సత్యవతి , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సరస్వతి , డి ఐ ఓ ఎం శ్రీనివాస్ శ్రీనివాస్ , ఫార్మసిస్ట్ , డిస్ట్రిక్ట్ వాక్సిన్ స్టోర్స్ లకు కాంగ్రెస్ మహిళా నాయకురాలు అమరేశ్వరి ఫిర్యాదు చేశారు, హాస్పిటల్ లో పనిచేసే స్టాఫ్ దగ్గర సరియైన నడవడి లేదని పరీక్షించుకోవడానికి ప్రజలు వస్తే సరియైన రెస్పాన్స్ ఇవ్వడం లేదని బిహేవ్ చేస్తూ పేదలకు మందులు ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నాడని ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నట్టుగా మాట్లాడుతున్నారని ఇట్టి విషయంపై ఫార్మసిస్ట్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు రామంతపూర్ పిహెచ్సి నందు లక్ష్మీ ప్రియ డాక్టర్ గజిటెడ్ సిగ్నేచర్ కోసం వస్తే డబ్బులు వస్తువులు ఇప్పించుకున్నదని తెలిసింది చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో ఆకారపు అరుణ్ పటేల్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, రామకృష్ణ, విజయ్ కుమార్ మురళి భాను భాస్కర్ సురేష్ పాషా ధర్మేందర్ బాబు రాజు,అమరేశ్వరి ఎస్ బాలమణి, విజయ టి సుశీల పి భూలక్ష్మి ఎస్ కే సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు

# క్రీడల్లో నేర్చుకునే పోరాట స్ఫూర్తి ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో ఉపయోగపడుతుంది

### - పోలీసు క్రీడాకారులు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలి: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 3 (నిజం చెబుతాం)ఇటీవల కరీంనగర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ మూడవ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 లో రాచకొండ కమీషనరేట్ తరపున పాల్గొని పలు విభాగాల్లో బహుమతులు గెలుచుకున్న రాచకొండ అధికారులు సిబ్బందికి సోమ వారం నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్లో మొత్తం 56 వ్యక్తిగత పతకాలతో పాటు ఉమెన్స్ కబడ్డీలో బంగారు పతకం, మెన్స్ కబడ్డీలో రజత పతకం రాచకొండ పోలీసులు సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో ముఖ్య భాగం అని, వివిధ రకాల మానసిక శారీరక ఒత్తిడులను అధిగమించడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ తరపున రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించడం ఎంతో అభినందనీయం అని పేర్కొన్నారు. పతకాలు గెలవడం ఓడిపోవడం అనేది ముఖ్యం కాదని, పోరాడడమే గొప్ప విషయం అన్నారు. అయితే క్రీడలతో పాటు ఉద్యోగ బాధ్యతల నిర్వహణకి ప్రతి ఒక్కరు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు తమ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి అహర్నిశలు కృషి చేయాలని కమిషనర్ అందరికీ సూచించారు. రాచకొండ కమిషనరేట్ పోలీస్ సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి స్పోర్ట్స్ మీట్ లలో పాల్గొనడానికి అనుమతినిస్తూ ప్రోత్సాహం ఇస్తున్నామని పేర్కొన్నారు. క్రీడా పోటీల ద్వారా వివిధ రకాల పోలీస్ విభాగాల మధ్య సుహృద్భావ వాతావరణం సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. క్రీడా పోటీలో పాల్గొనడం ద్వారా సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో పని చేసే అవకాశం ఉందని కమిషనర్ పేర్కొన్నారు. పోలీసులు వివిధ క్రీడల్లో తమకున్న ప్రత్యేక ప్రతిభను ఇటువంటి పోటీల్లో పాల్గొని ప్రదర్శించాలని దాంతోపాటు ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కూడా అదే అంకితభావాన్ని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహా రెడ్డి, హెడ్ క్వార్టర్ డీసీపీ శ్యామ్ , ఎస్ ఓ టి అడ్డల్ డీసీపీ నంద్యాల నరసింహ రెడ్డి , అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాంచేందర్ తండాలో ఉచిత పశు వైద్య శిభిరం



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి పిబ్రవరి 03 (నిజం చెపుతాం ) నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం చందర్ నాయక్ తండాలో సోమవారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సహకారం తో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల పశు వైద్యాధి కారిని డాక్టర్ గీతా పశువులకు గర్భస్థ పరీక్షలు సాధారణ చికిత్సలు చేసి అవసరం అయిన తగిన మందులు అందజేశారు. మరియు పాల పోటీలు నిర్వహించి పాడి రైతులకు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పాడి పశువుల పోషణ.. పాల దిగుబడి. దూడల పోషణ గురుంచి వివరించారు. ఈ సందర్భంగా తండాలో 6 పశు వులకు గర్భస్త పరీక్షలు.. 12 పశువులకు సాధారణ చికిత్సలు 2 పశువులకు గర్భ దారణ టీకాలు. 21దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా. గీతా గ్రామ మాజీ సర్పంచ్ ఘణపతి. గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి. వి ఏ జగదీష్. ఓ ఏస్ నారాయణ. గోపాల మిత్రలు. గుర్రపు సాయిలు.ఏస్ సంతోష్. పాడి రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ షిరిడి సాయినాధుని 22వ వార్షికోత్సవాలు



కోటగిరి ఫిబ్రవరి 3, (నిజం చెపుతాం ) : నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలకేంద్రంలో గత 22 సంవత్సరాలుగా సాయినాధుని వార్షికోత్సవాలు జరుగుతాయి, ఫిబ్రవరి 3 సోమవారం రోజున వార్షికోత్సవం సందర్భంగా పెద్ద జాతర నిర్వహించారు ఈ జాతరకి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో వచ్చి మహా ప్రసాదం స్వీకరించారు, సోమవారం ఉదయం సుప్రభాత సేవ మరియు బాబా వారి హారతి ధ్రుజరోహణ విశేష అభిషేకం మరియు వసంత పంచమి సందర్భంగా సాయంత్రం 7:00 గంటలకు శ్రీ సాయి భజన మండలి పోతంగల్ వారిచే భజన కార్యక్రమం మరియు పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు

## శ్రీ వెంకటరమణ జ్యువలర్స్ ను ప్రారంభించిన సినీ తార మెహ్రీన్ పీర్జాదా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 3 ( నిజం చెబుతాం) ఉప్పల్ టు వరంగల్ జాతీయ రహదారి మెయిన్ రోడ్డు లో సిఎంఆర్ షాపింగ్ మాల్ కు ఎదురుగా శ్రీ వెంకటరమణ జ్యువెలర్స్ ను ప్రముఖ సినీ తార మెహరీన్ పిర్జాద ప్రారంభించారు, దశాబ్దాల కాలంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి జంట నగరాలలో జువెలరీ వ్యాపారంలో నాణ్యత తగ్గింపు ధరలతో బంగారు ఆభరణాలు అందిస్తున్న అగ్రగామి సంస్థగా పేరుగాంచిన శ్రీ వెంకటరమణ జ్యువలర్స్ ను ఉప్పల్లో ప్రముఖ సినీతార మెహరీన్ పీర్జాదా చేతుల మీదుగా ప్రారంభించబడినది, ఈ సందర్భంగా యజమాని మనీష్ ఆర్య మాట్లాడుతూ జంట నగరాలలో ఇప్పటికి 14 బ్రాంచ్ లు ఉండగా అంగరంగ వైభవంగా ఒక స్కీమ్ తో ఈ షాపును ప్రారంభించడం జరిగింది, గోల్డ్ సేవింగ్ స్కీమ్ తో పాటు మా దగ్గరే గోల్డ్ కొనుక్కొని మీరు డివిజన్ ఇచ్చిన మేము డివిజన్లో తయారుచేసి వస్తువుని మీకు ఇవ్వగలం అని అన్నారు, మా షాపులో సిల్వర్ ఆర్టికల్స్ కూడా అమ్ముతామని అన్నారు, నెలసరి వాయిదా పద్ధతిలో ధనలక్ష్మి స్వర్ణలక్ష్మి సిస్టమ్స్ ద్వారా కస్టమర్ కి సేవలు చేస్తామని అన్నారు,

## అంగన్వాడి టీచర్ల ఇష్టారాజ్యం




కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ జనవరి 3 నిజాంసాగర్ మండలంలోని అంగన్వాడి టీచర్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సమయపాలన పాటించకపోవడంతోపాటు విద్యార్థుల నమోదు, హాజరులో అక్రమాలకు పాల్పడుతున్నారు. కేంద్రాలకు విద్యార్థులు సక్రమంగా హాజరు కాకున్నా.. టీచర్లు వందశాతం హాజరైనట్లు నమోదు చేస్తున్నారు. సోమవారం వెలగనూరులోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించగా, ఇద్దరు విద్యార్థులు మాత్రమే హాజరు కాగా, టీచర్ సైతం కేంద్రంలో లేరు.మంగుళూరులోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించగా, ఉదయం 11.30 గంటలైనా తాళాలు తెరవలేదు. దీంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం కొందరు టీచర్ల నిర్లక్ష్యం కారణంగా నీరుగారుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అంగన్వాడీలపై పర్యవేక్షణ చేయాలని, టీచర్లు సకాలంలో కేంద్రాలు తెరిచేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భగాయతులో 5 ఎకరాల భూమి

### - సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం
### - రజిత పరమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 3 (నిజం చెబుతాం )ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉప్పల్ భగాయత్ లో 5 ఎకరాల భూమిని కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి గారు అధికారులకు ఆదేశించారు. భూమి కేటాయింపుల ప్రక్రియను వేగవంతం చేసి కళాశాల భవనాల నిర్మాణానికి కూడా కావాల్సిన ఏర్పాట్లను చేయాలని సూచించారు.డిగ్రీ కళాశాలకు ఉప్పల్ ఖాల్సా లో సర్వే నెంబర్ 581/1 లో రెండు ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇటీవల అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.ఈ సర్వే నెంబర్ లో గల భూమి వివాదాస్పదంగా ఉంది. ఇప్పటికే కోర్టు కేసులు కూడా ఈ భూమిపై ఉన్నాయి. ఇదే కాకుండా డిగ్రీ కళాశాలకు కేవలం రెండు ఎకరాల భూమిని మాత్రమే కేటాయిస్తే భవిష్యత్తులోనూ విద్యాసంస్థల ఏర్పాటుకు భూమి లభ్యత కష్టంగా మారే అవకాశం ఉంటుంది. ఇదే కాకుండా క్లియర్ టైటిల్ లేని భూమిలో విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయి.డిగ్రీ కళాశాల తో పాటు ఇంటర్, ఇతర ఒకేషనల్, ఇతర కళాశాలలు, వాటి ల్యాబ్ లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇదే కాకుండా ఉప్పల్ లో ఎడ్యుకేషన్ హబ్ గా భవిష్యత్తులో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది.

